# జాతీయ పతాకం సగర్వంగా, సమున్నతంగా ఎగిరేలా..!

## (22 జూలై 'జాతీయ పతాక ఆమోద దినోత్సవం' సందర్భంగా)

త్రివర్ణ పతాక రెపరెపలు ప్రతి భారతీయ పౌరుడి హృదయంలో దేశభక్తిని జాగృతం చేస్తాయి. ప్రపంచవ్యాప్తంగా మన దేశ ప్రతినిధిగా భారతీయ సనాతన తత్వాన్ని విశ్వవ్యాప్తం చేస్తుంది. స్వాతంత్ర్య పోరాట యోధుల ప్రాణ త్యాగాలను గుర్తు చేస్తూనే పౌరులలో దేశ భక్తి, విశ్వాసాలను ఇనుమడింపజేస్తుంది. విద్యార్థిగా తెలుగు తేజం పింగళి వెంకయ్య 1916లో 30 రకాలైన పతాకాలు రూపొందించి ప్రతిపాదించారు. వీటిలోంచి కాషాయ, ఆకుపచ్చ చారలు కలిగిన పతాకాన్ని 1921లో మహాత్మాగాంధీకి అందించడం జరిగింది. నాటి జెండాలోని కాషాయ వర్ణం హిందువులను, ఆకుపచ్చ రంగు ముస్లిమ్‌లను సూచించేలా రూపొందించారు. గాంధీ సూచనల మేరకు కాషాయ, ఆకుపచ్చ చారల మధ్య తెలుపు వర్ణపు పట్టీని చేర్చారు. మే 1923 నాగపూర్ నిరసన కార్యక్రమాల్లోనే కాకుండా 2వ ప్రపంచ యుద్ధ సమయంలో సుభాష్ చంద్ర బోస్ కూడా ఈ జెండాను వాడినట్లు చరిత్ర చెబుతోంది.

### జాతీయ పతాక ప్రాధాన్యం:

లాలా హన్స్ రాజ్ సలహాతో తెలుపు వర్ణ చార మధ్యలో స్పిన్నింగ్ రాట్నం అమర్చడంతో భారతీయులు తమ వస్త్రాలను తామే తయారు చేసుకుంటారనే స్వావలంభన భావనను వ్యక్తపరిచినట్లు అయ్యింది. దీనిని ఆగష్టు 1931 ఆల్ ఇండియా కాంగ్రెస్ సమావేశంలో ఆమోదించారు. ఖాదీ నూలుతో చేయబడిన నేటి జాతీయ పతాకపు కొలతలు 2:3 నిష్పత్తితో ఉంటూ, పైభాగాన కాషాయం, మధ్యలో తెలుపు, కింది భాగాన ఆకు పచ్చ వర్ణాలు సమాన వైశాల్యాలతో అడ్డం చారలుగా ఉన్నాయి. త్యాగ ధైర్యాలకు గుర్తుగా కాషాయ రంగు, తెలుపు వర్ణం శాంతి, స్వచ్ఛత, సత్యాలను బోధించేదిగా, ఆకుపచ్చ రంగు నమ్మకం, సంపద, ధైర్యసాహసాలను సూచించేదిగా అమర్చబడి ఉన్నాయి. స్వాతంత్ర్యానంతరం జెండా మధ్యలో అమర్చిన స్పిన్నింగ్ రాట్నానికి బదులుగా 24-చువ్వలు కలిగిన నీలి వర్ణపు అశోకుడి ధర్మ చక్రం చేర్చారు.

### 22 జూలై 1947న పతాక ఆమోదించిన రోజు:

ప్రస్తుత రూపంలో ఉన్న భారత జాతీయ పతాకాన్ని 23 జూన్ 1947న రాజెంద్ర ప్రసాద్, మౌళానా అబుల్ కలాం ఆజాద్, రాజగోపాలాచారి, అంబేడ్కర్, సరోజినీ నాయుడు లాంటి పలువురితో కూడిన కమిటీ సమావేశంలో ఎంపిక చేయగా, 22 జూలై 1947న జరిగిన రాజ్యాంగ అసెంబ్లీ సమావేశంలో భారత జాతీయ జెండాను ఆమోదించడంతో పాటు ఈ త్రివర్ణ పతాకాన్ని భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో అధికారికంగా ఎగురవేశారు. ఆ రోజు నుంచి నేటి వరకు దేశవ్యాప్తంగా ప్రతి ఏటా 22 జూలైన 'భారత జాతీయ పతాక స్వీకరణ/ఆమోద దినం' పాటించబడుతున్నది.

### జాతీయ పతాకం సగర్వంగా, సమున్నతంగా ఎగిరేలా..:

భారత జాతీయ పతాక ఆమోద దినం సందర్భంగా ప్రభుత్వ సమావేశాలు, పతాక రెపరెపల నడుమ జాతీయ గీతాలాపనలు, రక్షణరంగ త్రివిధ దళాల సేవలు కొనియాడడం, కవాతులు, జెండా చేతబూని ర్యాలీలు, దేశభక్తిని నింపే కార్యక్రమాలు నిర్వహించుట ఆనవాయితీగా వస్తున్నది. దేశంలో సంపదలు, శాంతి స్థాపన, గత త్యాగాలకు మరోరూపంగా నిలుస్తున్న భారత జాతీయ జెండా ప్రతిష్ట, ప్రాభవాలను ఇనుమడింప చేయడానికి ప్రతి ఉత్తమ పౌరుడు కృషి చేయాల్సిందే. మన జాతీయ పతాకం పట్ల అచంచల విశ్వాసాన్ని వ్యక్తీకరిస్తూ, మనం అక్షరాల తత్‌పదానుగాము లమని ఎన్నటికీ మరువరాదు. మనలో ప్రతి ఒక్కరం జాతీయ పతాక వైభవాలను ఇతోధికం చేయడానికి అవిరళ కృషి చేద్దాం. భారతీయ పౌరుల సత్‌కర్మలతోనే మన పతాకం సభ్యదేశాలలో సమున్నతంగా, సగర్వంగా ఎగురుతుంది. సువర్ణాక్షరాల్లో లిఖించబడిన మన జాతీయ పతాక పవిత్ర చరిత్ర మన దేశానికి సత్కీర్తిని సమకూర్చుతూ, ఉత్తమ కృషి సలుపడానికి మనందరికి ప్రోత్సాహ ప్రోద్భలాలను అందిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

జైహింద్, జై జవాన్,
జైకిసాన్, జైవిద్వాన్.



– డా|| బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# వర్షాలు ఆగిపోయే వరకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవులు ప్రకటించాలి

## – మేడ్చల్ జిల్లా బీజేపి అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్

హైదరాబాద్ జూలై 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రుల కోరిక మేరకు తెలంగాణలో వర్షాలు ఆగిపోయే వరకు ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు సెలవులు ప్రకటించాలని, అలాగే ప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్ కాలేజీలతో పాటు యూనివర్సిటీలకు సెలవులు ప్రకటించాలని మేడ్చల్ జిల్లా బీజేపి అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.గత రెండురోజులనుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలలోని నీరు రోడ్లపై ఎక్కువగా ప్రవహిస్తున్నప్పుడు మ్యాన్ హోల్స్ తెరిచి ఉంటాయి, ఎక్కువగా ప్రవహించే వరదనీటితో రోడ్లన్నీ గుంతల మయంగా మారుతాయి, ఈదురు గాలులతో చెట్లు కరెంటు స్థంబాలు రోడ్ల మీద పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అదే విదంగా ప్రైవేట్ పాఠశాలలు వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు స్వచ్ఛందంగా సెలవులు ప్రకటించాలని వర్షాల ప్రభావంతో విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదు అనే భావనతో పలు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. కావున అత్యవసరం అయితే తప్ప బయటకు రాకుండా అప్రమత్తంగా ఉండాలి అని గాలి సంపత్ యాదవ్ రాష్ట్ర ప్రజలకు, పిల్లల తల్లిదండ్రులను కోరారు.

# ఆంధ్ర ప్రదేశ్ బిసి మహిళా సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా ఎం.లలిత కుమారి

హైదరాబాద్ జూలై 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఆంధ్ర ప్రదేశ్ బిసి మహిళా సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గా తాడేపల్లి గూడెం కు చెందిన ఎం.లలిత కుమారి నియమితులైనారు. ఈ మేరకు బిసి భవన్ లో జాతీయ బిసి సంక్షేమ సంఘం అద్యక్షులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. లలిత కుమారి సాంఘిక,సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ తాడేపల్లి గూడెం లో తన కంటూ గుర్తింపు పొందారు. అంతే కాకుండా 2011 క్రియా శీల రాజకీయాల్లో ప్రవేశించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో జిల్లా, మండల స్థాయి లో పలు పదవులను నిర్వహించి పార్టీ అధినేత వైఎస్ జగన్ అభిమానాన్ని చూరగొన్నారు. లలిత కుమారి సేవా కార్యక్రమాలను, పార్టీ పరంగా చేసిన కార్యక్రమాలను గుర్తించిన ఆర్. కృష్ణయ్య ఆమెను ఆంధ్ర ప్రదేశ్ బిసి మహిళా సంఘం రాష్ట్ర ప్రదాన కార్య దర్శి గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.పార్టీ పరంగా కాకుండా బిసిలు ముఖ్యంగా బిసి మహిళల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.అనంతరం లలిత కుమారి మాట్లడుతూ రాష్ట్రము లో బిసి మహిళల సమస్యల పరిష్కారం కోసం తనవతు కృషి చేస్తానన్నారు.

# బొగ్గు, లిగ్నైట్ గనుల స్టార్ రేటింగ్ నమోదుల కోసం చివరి తేదీ పొడిగింపు

న్యూఢిల్లీ, జులై 20:బొగ్గు, లిగ్నైట్ గనుల స్టార్ రేటింగ్ ఉ స్వీయ-మూల్యాంకనం కోసం నమోదు చేసుకునే చివరి తేదీని ఈ నెల 15 నుంచి 25వ తేదీ వరకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పొడిగించింది. స్టార్ రేటింగ్ కార్యక్రమంలో ఎక్కువ గనులు పాల్గొనేలా చూడడానికి, ఖచ్చితమైన స్వీయ-మూల్యాంకనాన్ని నిర్ధరించడానికి ఈ నిర్ణయం తీసుకుంది.

2022-23 ఆర్థిక సంవత్సరం కోసం, అన్ని బొగ్గు ఉ లిగ్నైట్ గనులు స్టార్ రేటింగ్ కోసం నమోదు చేసుకునేందుకు ఈ ఏడాది 30వ తేదీన మంత్రిత్వ శాఖ ప్రకటన జారీ చేసింది. నమోదుల కోసం స్టార్ రేటింగ్ పోర్టల్ జూన్ 1వ తేదీ నుంచి అందుబాటులోకి వచ్చింది. దీనికి వస్తున్న స్పందన ప్రోత్సాహకరంగా ఉంది. ఈ నెల 14వ తేదీ నాటికి పోర్టల్‌లో 377 గనులు నమోదయ్యాయి. మరింత ఎక్కువ భాగస్వామ్యం కోసం తుది గడువును పొడిగించాలని బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్ణయించింది.

బొగ్గు, లిగ్నైట్ గనుల్లో స్థిరమైన తవ్వకం పద్ధతులను ప్రోత్సహించడంలో, మొత్తం పనితీరును మెరుగుపరచడంలో స్టార్ రేటింగ్ వ్యవస్థ ప్రాముఖ్యతను బొగ్గు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. పర్యావరణ సుస్థిరత, భద్రత, సామాజిక బాధ్యత విషయాల్లో తమ నిబద్ధతను చాటి చెప్పేందుకు తేదీ పొడిగింపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అర్హత గల గనులను ఇది ప్రోత్సహిస్తుంది.

# బీసీల డిమాండ్‌పై పార్లమెంట్లో అన్ని రాజకీయ పార్టీలు వైసిపి వైఖరి అవలంబించాలి

## -జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్



విశాఖపట్నం (ఎయిర్ పోర్ట్) జూలై 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); నేటి నుండి జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలు సందర్భంగా దేశంలోని పార్లమెంట్లో ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని రాజకీయ పార్టీలు వైయస్సార్సీపి (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి) తరపున రాజ్యసభ ఫ్లోర్ లీడర్ వి విజయసాయి రెడ్డి ద్వారా బీసీల ప్రధాన డిమాండ్ల పై స్పష్టమైన వైకరిని అవలంబించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ విజ్ఞప్తి చేసారు.నేడు దేల్లికి వెళుతున్న సందర్భంగా విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ లో మీడియాతో మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీల రిజర్వేషన్లు జనగణన లో కులగణన కేంద్రంలో ప్రత్యేక బిసి మంత్రిత్వ శాఖ బీసీ ఉద్యోగుల ప్రమోషన్లో రిజర్వేషన్ బీసీ క్రిమిలేయర్ ఎత్తివేత పాటుగా ఆంధ్రప్రదేశ్కు సంబంధించిన విభజన హామీలు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల లాంటి ప్రధాన డిమాండ్లను పార్లమెంట్లో ఉన్న రాజకీయ పార్టీల సమావేశాల ముందు జరిగే వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్ల ల సమావేశం సందర్భంలో రాజ్యసభ వైసిపి ఫ్లోర్ లీడర్ వి విజయసాయి రెడ్డి ప్రస్తావించడం జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్వాగతిస్తుందనీ కర్రి వేణుమాధవ్ అన్నారు 20 రోజులు పార్లమెంటు సమావేశాల్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్ని రాజకీయ పార్టీ ముఖ్య నాయకులను కలవడంతో పాటుగా జంతర్ మంతర్ వద్ద 6 రోజులు ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నట్లుగా కర్రి వేణుమాధవ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో దాదాపు 12 రాష్ట్రాల ఓబిసి ప్రతినిధులు పాల్గొంటారని మీడియాకి తెలియజేశారు. ఈ సమావేశం లో భీమవరం బీసీ సతీష్ చిట్టూరి సర్వేశ్వరరావు (తాతాజీ) మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఇన్వెస్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓగా శ్రీమతి నివృత్తి రాయ్ నియామకం

న్యూఢిల్లీ, జులై 20:ఇన్వెస్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఉ సీఈఓగా శ్రీమతి నివృత్తి రాయ్ జూలై 12, 2023న పదవీ బాధ్యతలు స్వీకరించారు. పరిశ్రమలె మరియు అంతర్గత వాణిజ్యం (డి.పి.ఐ.ఐ.టి) ప్రోత్సాహక శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీమతి మన్మీత్ కె నందా నుండి శ్రీమతి నివృత్తి రాయ్ బాధ్యతలు స్వీకరించారు. శ్రీమతి మన్మీత్ కె నందా మార్చి 2023లో సంస్థ ఎండీ ఉ సీఈఓగా అదనపు ఛార్జ్ తీసుకున్నారు. సాంకేతిక రంగంలో శ్రీమతి రాయ్ చేసిన విశేషమైన కృషికి గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన నారీ శక్తి పురస్కారాన్ని అందుకున్నారు. శ్రీమతి నివృత్తి రాయ్ ఇంటెల్లో గ్లోబల్ బిజినెస్ అండ్ టెక్నాలజీ లీడర్‌గా 29 సంవత్సరాల పాటు అద్భుత సేవనందిచిన తరువాత ఇన్వెస్ట్ ఇండియాలో చేరారు. ఆమె గత ఏడు సంవత్సరాలుగా ఇంటెల్ ఇండియాను కంట్రీ హెడ్‌గా ఉంటూ సంస్థను ముందుకు నడిపించింది, భారతదేశంలో ఇంటెల్ యొక్క వృద్ధి మరియు పెట్టుబడులను నడిపించింది. ఇంటెల్ ఇండియాలో ఆమె పదవీకాలంలో, ఆమె స్వదేశీ సాంకేతికత అభివృద్ధి, స్టార్ట్-అప్ పర్యావరణ వ్యవస్థ, ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థ మరియు విధాన రూపకల్పనలో ముఖ్యంగా క్లిష్టమైన మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో గణనీయంగా దోహదపడింది. ఆమె వివిధ పారిశ్రామిక సంస్థలు మరియు ప్రభుత్వ కమిటీలలో నాయకత్వ బృందంలో భాగంగా ఉన్నారు. పరిశ్రమ సంఘాలు, వ్యాపార నాయకులు మరియు ప్రభుత్వ నాయకులతో సన్నిహితంగా పని చేయడంలో అనుభవం కలిగి ఉన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి న్యూ ఇండియా దార్శనికతతో రూపొందించబడిన ఇన్వెస్ట్ ఇండియా నేడు మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, నేషనల్ సింగిల్ విండో సిస్టమ్. సహా ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలను అమలు చేయడంలో దాని స్పష్టమైన సహకారం మరియు కీలక పాత్ర కోసం వాటాదారులచే బాగా గుర్తించబడింది. ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్, మరియు ప్రధానమంత్రి సైన్స్, టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్ అడ్వైజరీ కౌన్సిల్. ప్రభుత్వ దార్శనికతను అమలు చేయడానికి, అధిక స్థాయి పారదర్శకత, నైతికత మరియు కార్పొరేట్ పాలనను పొందుపరచడానికి ఇన్వెస్ట్ ఇండియా ప్రైవేట్ రంగ నైపుణ్యాన్ని ప్రభావితం చేస్తుంది. బోర్డ్ ఆఫ్ ఇన్వెస్ట్ ఇండియాకు డీపీఐఐటీ కార్యదర్శి శ్రీ రాజేష్ కుమార్ సింగ్ అధ్యక్షత వహిస్తారు. బోర్డులోని ఇతర సభ్యులుగా శ్రీ పి. కె. త్రిపాఠి, సెక్రటరీ (కోఆర్డినేషన్), క్యాబినెట్ సెక్రటేరియట్; శ్రీమతి ఆర్తి భట్నాగర్, అదనపు కార్యదర్శి ఉ ఆర్థిక సలహాదారు, డీపీఐఐటీ; శ్రీ ఎండీ నూర్ రెహమాన్ షేక్, విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి; శ్రీ ఆనంద్ మహీంద్రా, మహీంద్రా గ్రూప్ చైర్‌పర్సన్; శ్రీ పంకజ్ ఆర్. పటేల్, చైర్ పర్సన్, కాడిల్లా హెల్త్‌కేర్; శ్రీ హర్షవర్ధన్ నియోటియా, చైర్‌పర్సన్, అంబుజా నియోటియా గ్రూప్; శ్రీమతి రేఖ ఎం. మీనన్, చైర్‌పర్సన్ ఉ సీనియర్ ఎండీ, యాక్సెంచర్; శ్రీమతి దేబ్జానీ ఘోష్, నాస్కామ్ ప్రెసిడెంట్; మరియు శ్రీ చంద్రజిత్ బెనర్జీ, డైరెక్టర్ జనరల్, సీఐఐగా, ఉన్నారు.

# ఇండియా తరపున ప్రధాన మంత్రి పదవికి రేసులో మమత ?

కోల్‌కతా జూలై 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: రానున్న లోక్ సభ ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమి ఇండియా (ఎ.ఔ.ఆ.ఎ.ం) తరపున ప్రధాన మంత్రి పదవికి రేసులో మొదటి అభ్యర్థి పేరు తెరపైకి వచ్చింది. ఈ పదవి పట్ల తమకు ఆసక్తి లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించిన నేపథ్యంలో టీఎంసీ ఓ ముందడుగు వేసింది. గతంలో జేడీయూ కూడా తమ అధినేతను బరిలో నిలుపుతామని చెప్పింది.రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని గద్దె దించాలనే లక్ష్యంతో ప్రతిపక్షాలు ఇప్పటికి రెండుసార్లు సమావేశమయ్యాయి. బిహార్ ముఖ్యమంత్రి, జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ ఆధ్వర్యంలో మొదటి సమావేశం జూన్‌లో పాట్నాలో జరిగింది. రెండో సమావేశం సోమ, మంగళవారాల్లో బెంగళూరులో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న 26 ప్రతిపక్ష పార్టీలు తమ కూటమికి ఇండియా (ఎ.ఔ.ఆ.ఎ.ం) అనే పేరును ఖరారు చేశాయి.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం ప్రతిపక్ష నేతలను ఉద్దేశించి మాట్లాడుతూ, ''మా (కాంగ్రెస్) కోసం అధికారం పొందాలనేది మా ఉద్దేశం కాద”న్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. వివిధ రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల మధ్య విభేదాలు ఉండవచ్చునని, అయితే జాతీయ స్థాయిలో ప్రజల కోసం ఆ విభేదాలను పక్కన పెట్టవచ్చునని చెప్పారు. కాంగ్రెసేతర ప్రతిపక్ష పార్టీల మధ్య సయోధ్య కుదరాలనే ఉద్దేశంతో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న ఓ పార్టీ నేత మాట్లాడుతూ, ఖర్గే వ్యాఖ్యలను స్వాగతించారు. అతి పెద్ద ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ ఉదారంగా వ్యవహరించడం అవసరమన్నారు. అందరినీ కలుపుకొనిపోవాలన్నారు. వామపక్ష పార్టీ నేత ఒకరు మాట్లాడుతూ, ఖర్గే ప్రసంగం ఈ సమావేశం పరిస్థితిని తెలియజేస్తోందన్నారు. ప్రధాన మంత్రి పదవికి ఎవరిని నిలుపుతారనే ప్రశ్న కూటమిని నాశనం చేసే అవకాశం ఉన్న సమయంలో ఖర్గే సకాలంలో వివరణ ఇచ్చారన్నారు.

ఖర్గే వ్యాఖ్యలపై టీఎంసీ ఎంపీ శతాబ్ది రాయ్ స్పందిస్తూ, ప్రధాన మంత్రి పదవిపై కాంగ్రెస్‌కు ఆసక్తి లేకపోతే, మమత బెనర్జీ ఆ పదవిని చేపట్టాలని తాము కోరుకుంటామని, ఆమెకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లోని బీర్భూమ్‌లో మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ శతాబ్ది రాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు.టీఎంసీ ఎంపీ శాంతను సేన్ ఏప్రిల్ నెలలో విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ, మమత బెనర్జీ కన్నా మెరుగైన విశ్వసనీయతగలవారు ఎవరున్నారని ప్రశ్నించారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో మమత బెనర్జీకి అందరూ మద్దతివ్వాలన్నారు. ఆమె కన్నా ఎక్కువ అనుభవంగల నేతను కనీసం ఒకరిని చూపించండని అడిగారు. మమత నాలుగుసార్లు కేంద్ర మంత్రిగా, ఏడుసార్లు ఎంపీగా, మూడుసార్లు ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిగా పని చేసిన అనుభవంగలవారని తెలిపారు. “ఇంత కన్నా మెరుగైన ట్రాక్ రికార్డ్ ఉన్నవారిని చూపించండి” అని అడిగారు. ప్రతిపక్షాలు ఐక్యంగా ఉండాలని టీఎంసీ కోరుకుంటోందని, అయితే తమకు హెడ్మాస్టర్‌గా కాంగ్రెస్‌ను స్వీకరించడానికి తాము సిద్ధంగా లేమని చెప్పారు.ప్రధాన మంత్రి పదవి రేసులో బిహార్ ముఖ్యమంత్రి, జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్‌ను నిలుపుతామని ఆ పార్టీ ఉత్తర ప్రదేశ్ శాఖ కన్వీనర్ సత్యేంద్ర పాల్ ఏప్రిల్‌లో చెప్పారు.

# ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో ముఖ్యనేతలు భేటీ

## – కాంగ్రెస్ పార్టీలో చేరికలపై చర్చ

హైదరాబాద్ జూలై 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తెలంగాణ కాంగ్రెస్‌లో చేరికల జోష్ కనిపిస్తోంది. పార్టీలోకి చేరికలు పెరుగుతుండడంతో పార్టీ ముఖ్యనేతలు సైతం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో ముఖ్యనేతలు భేటీ అయ్యారు. ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాణిక్‌రావు ఠాక్రే ఉత్తమ్ కుమార్ రెడ్డి భట్టి విక్రమార్క తోపాటు పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. ప్రధానంగా ఈ భేటీలో పార్టీలో చేరికలపై చర్చిస్తున్నారు. చర్చల అనంతరం ఠాక్రే, రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లనున్నారు. గురువారం పలువురు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు సమాచారం.

గద్వాల జడ్పీఛైర్ పర్సన్ తిరుపతయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, సునీల్ రెడ్డి తదితరులు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిసింది. ఇప్పటికే బీఆర్ఎస్ నేత తీగల కృష్ణారెడ్డితో ఠాక్రే సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఆయన కాంగ్రెస్‌లో చేరికపై ఇవాళ స్పష్టత రానుంది.

కృష్ణారెడ్డితోపాటు ఆయన కోడలు, రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ అనితారెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరే అవకాశముంది.ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదరరెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, వికారాబాద్ జడ్పీ ఛైర్‌పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి, ఎనుగు రవీందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు సమాచారం

# యూనివర్సల్ పోస్టల్ యూనియన్ (యూపీయూ) ప్రాంతీయ కార్యాలయం న్యూదిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, జులై 20:'యూనివర్సల్ పోస్టల్ యూనియన్' (యూపీయూ) ప్రాంతీయ కార్యాలయం ఇవాళ న్యూదిల్లీలో ప్రారంభమైంది. కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి మంత్రి శ్రీ దేవుసిన్హా చౌహాన్, యూనివర్సల్ పోస్టల్ యూనియన్ (యూపీయూ డీజీ) డైరెక్టర్ జనరల్ మసాహికో మెటోకి ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. భారత తపాలా శాఖతో 'హోస్ట్ కంట్రీ ఒప్పందం' కుదుర్చుకోవడం ద్వారా, దక్షిణాసియా ప్రాంతంలో యూపీయూ సాంకేతిక సహాయ కార్యకలాపాలను ప్రాంతీయ కార్యాలయం చేపడుతుంది.

ఆలోచనలు, అనుభవాలు, నైపుణ్యాలను ఇచ్చిపుచ్చుకోవడానికి ఒక కీలక వేదికగా భారతదేశంలోని యూపీయూ ప్రాంతీయ కార్యాలయం ఉపయోగపడుతుంది. తద్వారా, తపాలా రంగంలో ఆధునికీకరణ ఉ పరివర్తనను వేగవంతం చేస్తుంది. తపాలా సేవలను మెరుగుపరిచేందుకు ఆసియా పసిఫిక్ ప్రాంతంలోని యూపీయూ సభ్య దేశాల మధ్య సహకారాన్ని పెంచడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, విజ్ఞానాన్ని పరస్పరం మార్చుకోవడం వంటి అంశాలను సులభంగా మార్చే కేంద్రంగానూ ఇది పని చేస్తుంది.

ఆసియా పసిఫిక్ తపాలా యూనియన్ ద్వారా, యూపీయూ అభివృద్ధి ఉ సాంకేతిక సహాయ కార్యకలాపాల కోసం నాలుగు సంవత్సరాల కోసం 2,00,000 అమెరికన్ డాలర్ల విరాళాన్ని భారతదేశం ప్రకటించింది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో తపాలా రంగాన్ని బలోపేతం చేసేలా సామర్థ్యం పెంచడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఇతర అవసరమైన కార్యకలాపాలకు మద్దతునివ్వడం ఈ ఆర్థిక సహకారం లక్ష్యం.

'సౌత్-సౌత్' సహకారంలో భారతదేశ నిబద్ధత, ప్రపంచ తపాలా అభివృద్ధిలో మన దేశం పోషిస్తున్న చురుకైన పాత్రకు చిహ్నం భారత దేశంలో యూపీయూ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయడం.

తపాలా సేవల్లో నాణ్యత మెరుగుదల, సరిహద్దులు దాటి ఇ-కామర్స్, ఆర్థిక అభివృద్ధి ఉ సామాజిక శ్రేయస్సుకు సహకారం కోసం దోహదపడే ఉమ్మడి కార్యకలాపాలు, సామర్థ్యాన్ని పెంచే కార్యక్రమాల అమలుకు అవకాశాలను కూడా ఈ కార్యాలయం సృష్టిస్తుంది.




# బి.సిలకు, మహిళలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే - వి.హనుమంతరావు



సంగారెడ్డి, జూలై 20 (నేటినిజం ప్రతినిధి): నంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మల గౌడ్ ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని పి.ఎస్.ఆర్ గార్డెన్ లో బుధవారం నాడు ఓబీసీల సమావేశం (బీసి ఐక్యవేదిక) జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మాజీ ఎంపీ, పీసీసీ అధ్యక్షుడు వి.హనుమంత రావు గారు వచ్చారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ బీసీ లకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే అని, మహిళలకు రిజర్వేషన్ ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీయే అని గుర్తు చేశారు. జనాభా ప్రతిపదికన బీసీ లకు రిజర్వేషన్ కల్పిస్తామని రాహుల్ గాంధీ చెప్పారు అని, దింతో బీజేపీ వెన్నులో వణుకుపుట్టింది అని అయన పేర్కొన్నారు. కులాల పేరుతో మనం కొట్టుకోకుండా ఐక్యంగా ఉండాలి అని, మనకు రావాల్సిన హక్కులను సాధించుకోవాలి అని పిలుపునిచ్చారు. పేదల గురించి ఆలోచించే కుటుంబం గాంధీ కుటుంబం అన్నారు. పేదలకు భూములు పంచింది కాంగ్రెస్ పార్టీ, మహిళలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, గారిబీ హటావో అనే నినాదం తో పేద ప్రజలకు సేవ చేసింది కూడా కాంగ్రెస్ పార్టీయే అని పునరుద్ఘటించారు. రాష్ట్రంలో బీసీ ల భారీ బహిరంగా సభ త్వరలో ఉంటుంది అని, ఈ సభకు రాహుల్ గాంధీ గారు వస్తారు అని, ఎప్పుడు సభ ఉంటుంది అనేది మళ్ళీ వచ్చి చెప్తాను అని ఈ సభను అందరు సక్సెస్ చేయాలి అని కోరారు. గట్టిగా కష్టపడితే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది అని చిన్న చిన్న కోపాలు పక్కన పెట్టి పని చేద్దాం అని అయన పిలుపునిచ్చారు. కేసీఆర్ మమ్మల్ని బంగాళాఖాతంలో వేస్తా అంటు న్నారు, నువ్వెందుకు వేస్తావు, జనం వేస్తారు నిన్నే బంగాళాఖాతంలో అని హెచ్చరించారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే నాంపల్లి దర్గా దగ్గర అల్లాకే బాబా దేదో అనే అడుక్కునే వాడివి అని విమర్శించారు. అన్నం పెట్టినోనికి సున్నం పెడతాడు కేసీఆర్ అని అన్నారు. దేశంలో రాహుల్ గాంధీ గ్రాఫ్ పెరిగింది అని, పప్పు అన్న మా రాహుల్ పప్పా అయ్యాడు అని, మా బాబై కూర్చున్నాడని అన్నారు. ఈ సారి ప్రధాని రాహుల్ అవుతాడు అని లేకుంటే నా పేరు హనుమంతరావు కాదు అని ధీమా వ్యక్తం చేశారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు అని ఎద్దేవ చేశారు. అధాని కి మోడీకి ఎం సంబంధం అని ప్రశ్నిస్తే రాహుల్ గాంధీ మీద కక్ష సాధింపు చర్యలు తీసుకున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మా దగ్గర ఉంటే అవినీతి పరులు, బీజేపీలో చెరితే సత్యహరిచంద్రులు అని విరుచుకుపడ్డారు. త్వరలోనే బీసీ గర్జన పెడుతాం అని, అందుకు ఠాక్రే, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క అందరూ ఒప్పుకున్నారు. అగ్రకులాల వాళ్ళు ఓబిసి లను అనగదొక్కుతున్నారు. రాహుల్, జోడో యాత్రలో అన్ని వర్గాల వారిని కలిశారు. కొందరు లేస్తే బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అంటున్నారు అని, ఫస్ట్ 27 శాతం తెచ్చుకుందాం, ఆ తర్వాత 50 శాతం గురించి ఆలోచిద్దాం అని అన్నారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో మూడు ఎమ్మెల్యే సీట్లు ఇవ్వాలని అడుగుతున్నాం అని అన్నారు. నేనెవ్వరికి వ్యతిరేకం కాదు మా హక్కుల కోసం వేం పోరాడుతున్నామన్నారు. ఫైనల్ గా సోనియాగాంధీ, రాహుల్ గాంధీ మాటా వింటాను అని అన్నారు. ఆప్ కీ బార్ కిసాన్ సర్కార్ అని కేసీఆర్ చెప్పి రైతులను జైల్లో వేయిస్తున్నాడు అని విమర్శించారు. పక్క రాష్ట్రాలకు వెళ్ళి సహాయం చేస్తావ్, సొంత రాష్ట్రాన్ని వదిలేస్తున్నావ్ అని ఎద్దేవ చేశారు. పార్టీలో సీనియర్లు జూనియర్ల మధ్య చిన్న చిన్న గోడవలున్నాయి, సీనియర్ మీద జూనియర్ పెత్తనం చెలాయిస్తా అంటే ఉరుకుంటారా, మా పార్టీలో లొల్లి కూడా అంతే అని అన్నారు. ఒరిజినల్ కాంగ్రెస్ నాయకుల తరుపున నేను మాట్లాడుతా అని అన్నారు. పార్టీ లోకి ఎవరైనా రానివ్వండి కానీ పార్టీ కోసం జెండా మోసినవారిని పార్టీ మర్చిపోదు అని పేర్కొన్నారు. ఈ సమావేశానికి విహెచ్ తో పాటు వైస్ ప్రెసిడెంట్ లు గాలి అనిల్ కుమార్, సంగిశెట్టి జగదీశ్, జనరల్ సెక్రటరీ లు లక్ష్మణ్ యాదవ్, చేర్యాల ఆంజనేయులు, మాజీ గ్రంధాలయ చైర్మన్ తోపాజి అనంతకిషన్, నారాయణఖేడ్ కాంగ్రెస్ నేత డాక్టర్ సంజీవ్ రెడ్డి సహా ఇతర నేతలు, ఓబీసీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రమంగా కుంగుతున్న షికాగో నగరం.. తాజా అధ్యయనంలో వెల్లడి

షికాగో జూలై 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ;: అమెరికాలో జనాభా పరంగా మూడో అతిపెద్ద నగరమైన షికాగో క్రమంగా కుంగుతున్నదని తాజా అధ్యయనంలో తేలింది. భూగర్భ పర్యావరణ మార్పులే ఇందుకు కారణమని శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ పరిణామాన్ని 'సబ్‌సర్ఫేస్ హీట్ ఐలాండ్స్' అని అంటారని, భవనాల నుంచి విడుదలయ్యే వేడి, సబ్‌వే వంటి భూగర్భ రవాణా వ్యవస్థల కారణంగా ఇది జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణాల్లో భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు భూమిలో మార్పులకు కారణమవుతున్నాయని, భవనాలు, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై ఇది ప్రతికూల ప్రభావం చూపుతుందని చెప్పారు. నగరం ఎంత కిక్కిరిసి ఉంటే, అంత ఎక్కువగా భూగర్భం పర్యావరణ మార్పులకు గురయ్యే ప్రమాదం ఉన్నదని ఇల్లినాయిస్‌లోని నార్త్‌వెస్ట్రన్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు అలెగ్జాండ్రో రోటా లోరియా తెలిపారు. షికాగో లూప్ జిల్లాలో పరిశోధకులు భూమిపైన, భూగర్భంలోనూ 150 టెంపరేచర్ సెన్సార్లను అమర్చారు. బేస్‌మెంట్స్, టన్నెల్స్, పార్కింగ్ గ్యారేజ్ వంటి భిన్న ప్రదేశాల్లో వీటిని అమర్చారు. నిర్మాణాలు, రవాణా కారణంగా ఎలాంటి అధిక వేడి వెలువడని, ఎలాంటి నిర్మాణాలు లేని గ్రాంట్ పార్క్ ప్రాంతంలోనూ ఈ సెన్సర్లను బిగించారు. మూడేండ్లపాటు డాటాను సేకరించారు.

గ్రాంట్ పార్క్ కంటే లూప్ జిల్లా అండర్‌గ్రౌండ్ టెంపరేచర్ 10 డిగ్రీలు అధికంగా ఉన్నట్టు గుర్తించారు. ఇది భూగర్భంలో మార్పులకు కారణమవుతున్నదని పరిశోధకులు తెలిపారు. కాగా, జనాభా పరంగా అతిపెద్ద నగరమైన న్యూయార్క్ కూడా కుంగుతున్నదని పరిశోధకులు ఇదివరకే వెల్లడించారు. 20 ఏండ్లపాటు అధ్యయనం చేసి ఈ నిర్ధారణకు వచ్చారు. భూగర్భ పర్యావరణ మార్పులు భూగర్భ జలాల కలుషితానికి కారణం కావొచ్చని, అలాగే భూగర్భ రైలు ప్రయాణికులు అధిక వేడి కారణంగా అనారోగ్యంబారిన పడే ప్రమాదం ఉన్నదని శాస్త్రవేత్తలు తెలిపారు.

# ఎగుమతులను 100 బిలియన్ డాలర్ల మేరకు సాధించేందుకు మార్గసూచిపై చర్చించిన కేంద్ర మంత్రి పియూష్ గోయల్..

న్యూఢిల్లీ, జులై 20:ఇండియా 2030 నాటికి 100బిలియన్ డాలర్ల టెక్స్టైల్ ఉత్పత్తుల తయారీ, 100 బిలియన్ డాలర్ల మేరకు ఎగుమతులు సాధించేలా చూసేందుకు మార్గసూచీపై కేంద్ర టెక్స్టైల్స్, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పియూష్ గోయల్ చర్చించారు. కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన చింతన్ శిబిర్లో అధికారులు, మంత్రిత్వశాఖ సిబ్బందితో మాట్లాడుతూ శ్రీ గోయల్, టెక్స్టైల్ రంగాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దేందుకు, అంతర్జాతీయ పోటీని తట్టుకునేలా చేసేందుకు,సమగ్ర వైఖరి అవసరమని పిలుపునిచ్చారు. వినూత్న ఆలోచనలతో ముందుకు రావలసిందిగా ఆయన వారిని కోరారు. మరింత మెరుగైన సేవలు అందించేందుకు సంస్థాగత వ్యవస్థను మరింత క్రమబద్ధీకరించాల్సిన ప్రాముఖ్యత గురించి ఆయన ప్రస్తావించారు. టెక్స్టైల్ మంత్రత్వశాఖ, ఈ రంగానికి చెందిన పలు అంశాలపై మేథో మధనం చేసేందుకు జూలై18న చింతన్ శిబిర్ను ఏర్పాటు చేసింది.

ఈ సమావేశాన్ని కేంద్ర టెక్స్ టైల్స్ శాఖ సహాయమంత్రి శ్రీమతి దర్శనా జర్దోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ఆర్థిక వృద్ధిలో టెక్స్టైల్ రంగ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే, వాల్యూ చెయిన్లోని అన్ని విభాగాలలో వృద్ధిని సాధించేందుకు సమష్టి కృషిపై దృష్టిపెట్టాల్సిన అవసరం గురించి ఆమె నొక్కి చెప్పారు.

టెక్స్ టైల్ మంత్రిత్వశాఖకు దేశవ్యాప్తంగా గల క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులు ఒక రోజంతా జరిగిన చింతన్ శిబిర్లో పాల్గొన్నారు.

ఎగుమతుల పెంపు, పెట్టుబడుల పెంపు, సుస్థిరత, సహజ ఫైబర్నుంచి స్వయంగా తయారు చేసిన ఫైబర్ వాడకం, సేవల అందుబాటుపెంపు వంటి అంశాలపై మేధో మథన చర్చలు నిర్వహించారు.

ఇందుకు సంబంధించి ఆయా అధికారులు, సిబ్బంది బృందాలు వివిధ సమస్యలకు పరిష్కారాలు, ప్రత్యేక సూచనలు చేశారు. సామర్థ్యాల నిర్మాణ కమిషన్ తరఫున బృంద సెషన్ను ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారి మధ్య సంప్రదింపులు, సమాచార బట్వాడాను మరింత మెరుగుపరిచేందుకు ఈ సమావేశం ఎంతగానో ఉపయోగపడింది.

జీవనవిధానాల శిక్షకుడు, ప్రేరణ అందించే ప్రసంగాలు చేసే గౌర్ గోపాల్ దాస్, కామ ఆయుర్వేద సిఇఒ,సహ వ్యవస్థాపకుడు శ్రీ వివేక్ సాహ్నిలు తమ అనుభవాలను, ఆలోచనలను ఈ సమావేశంలో పాల్గొన్నవారితో పంచుకున్నారు.

# ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్ కలిగిన దేశంగా సింగపూర్

## -అగ్రస్థానంలో ఉన్న జపాన్ ప్రస్తుతం మూడో స్థానానికి
## -80వ స్థానానికి చేరుకున్నభారత్

న్యూ డిల్లీ జూలై 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పాస్ పోర్ట్ కలిగిన దేశంగా సింగపూర్ నిలిచింది. గత ఐదేళ్లుగా అగ్రస్థానంలో ఉన్న జపాన్ (ఏజీజూజీని)ను తాజాగా సింగపూర్ వెనక్కి నెట్టి అత్యంత శక్తివంతమైన పాస్ పోర్ట్ కలిగిన దేశంగా అవతరించింది. సింగపూర్ పాస్ పోర్ట్ ఉన్న వారు వీసా రహితంగా, వీసా ఆన్ అరైవల్ విధానంలో ప్రపంచవ్యాప్తంగా 192 దేశాల్లో పర్యటించవచ్చు. అన్ని దేశాల పాస్ పోర్ట్ ల ర్యాంకింగ్స్ కు సంబంధించిన నివేదికను లండన్ కు చెందిన ఇమ్మిగ్రేషన్ కన్సల్టెన్సీ 'హెన్లీ పాస్ పోర్ట్ ఇండెక్స్' తాజాగా విడుదల చేసింది.ఆ నివేదిక ప్రకారం.. గత ఐదేళ్లుగా అగ్రస్థానంలో ఉన్న జపాన్ ప్రస్తుతం మూడో స్థానానికి పడిపోయింది. ఈ పాస్ పోర్ట్ ద్వారా గతంలో 193 దేశాల్లో పర్యటించే అవకాశం ఉండేది. కానీ, ప్రస్తుతం 189 దేశాల్లో మాత్రమే పర్యటించొచ్చు. ఇక భారత్ (ఎనిటతిజీ) విషయానికి వస్తే.. గత ఏడాదితో పోలిస్తే 5 స్థానాలను మెరుగుపరుచుకుంది. గతంలో 85వ స్థానంలో నిలిచిన భారత్.. ప్రస్తుతం 57 దేశాలకు వీసా రహిత ప్రవేశంతో టోగో, సెనెగల్ తో పాటు సూచీలో 80వ స్థానానికి చేరుకుంది. ఈ దేశాల పాస్ పోర్ట్ తో 57 దేశాల్లో పర్యటించొచ్చు.ఇక ఈ జాబితాలో జర్మనీ, ఇటలీ, స్పెయిన్ రెండో స్థానంలో నిలిచాయి. ఈ దేశాల పాస్ పోర్ట్ ల ద్వారా 190 దేశాల్లో తిరిగే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత ఆస్ట్రియా, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జపాన్, దక్షిణ కొరియా, స్వీడన్, లక్సెంబర్గ్ దేశాలు మూడో స్థానంలో నిలిచాయి. ఈ దేశాల పాస్ పోర్ట్ లు కలిగిన వారు 189 దేశాల్లో తిరగొచ్చు. డెన్మార్క్, ఐర్లాండ్, నెదర్లాండ్, యూకే నాలుగో స్థానంలో ఉన్నాయి. ఈ దేశాల పాస్ పోర్ట్ లు కలిగిన వారు స్వేచ్ఛగా 188 దేశాలను చుట్టేయొచ్చు.ఇక బెల్జియం, చెక్ రిపబ్లిక్, మాల్టా, న్యూజిలాండ్, నార్వే, పోర్చుగల్, స్విట్జర్లాండ్ దేశాలు ఐదో స్థానంలో నిలిచాయి. ఈ పాస్ పోర్ట్ తో మొత్తం 187 దేశాలు తిరిగిరావొచ్చు. ఇక ఆస్ట్రేలియా, హంగారీ, పోలాండ్ ఆరో స్థానంలో ఉన్నాయి. ఈ పాస్ పోర్ట్ తో 186 దేశాల్లో ప్రయాణించే వీలు ఉంది. ఇక కెనడా, గ్రీక్ ఏడో స్థానంలో ఉన్నాయి. ఈ పాస్ పోర్ట్ లతో ప్రపంచంలో 185 దేశాలను చుట్టేయొచ్చు. ఇక అగ్రరాజ్యం అమెరికా, లిథునేవియా మాత్రం 184 దేశాలకు వీసా లేకుండానే ప్రయాణించే వీలుతో ఎనిమిదో స్థానంలో నిలిచాయి.ఈ జాబితాలో తాలిబన్ల దేశం అఫ్ఘానిస్థాన్ అట్టడుగున ఉంది. ఈ పాస్ పోర్ట్ తో 27 దేశాలకు మాత్రమే సులభంగా చేరుకునే అవకాశం ఉంది. యెమెన్ (99), పాకిస్థాన్ (100), సిరియా (101), ఇరాక్ (102) చివరి స్థానాల్లో నిలిచాయి.

# బీజేపీ చంద్రబాబు పొత్తుల వ్యవహారానికి ఫులుస్టాప్ పడట్లేనా !

విజయవాడ జూలై 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బీజేపీ చంద్రబాబు పొత్తుల వ్యవహారానికి ఇపుడు ఒక ముగింపు కనిపిస్తోంది. ఇంతకాలం ఊహాగానాలకు మాత్రమే పరిమితం అయిన బాబు బీజేపీ పొత్తు ఉండదన్న దానికి లేటెస్ట్ గా బలం ఇచ్చే విధంగా అనేక కీలకమైన పరిణామాలు జరిగాయి. బీజేపీ ఢిల్లీలో నిర్వహించిన ఎన్డీయే భేటీకి చంద్రబాబుకు ఆహ్వానం లభించలేదు.

చిన్నా చితకా పార్టీలు అసలు ఒక్క ఎంపీ కూడా లేని పార్టీలు చట్ట సభలలో టెక్నికల్ గా ప్రాతినిధ్యం లేని పార్టీలను పిలిచి పెద్ద పీట వేసిన బీజేపీ రాజకీయంగా అత్యంత సీనియర్ నేత ఈ రోజుకీ ఉభయ సభలలో నలుగురు ఎంపీలు కలిగిన చంద్రబాబుని మాత్రం కావాలని విస్మరించింది. చిత్రమేంటి అంటే ఎన్డీయేను ఏర్పాటు చేసినపుడు చంద్రబాబు నాడు కీలకంగా ఉన్నారు. ఆయన వాజ్ పేయ్ అద్వానీలతో పాటుగా అతి ముఖ్య పాత్ర పోషించారు. ఎన్డీయే కన్వీనర్ గా చురుకైన పాత్రను బాబు నిర్వర్తించారు. నాటి ఎన్డీయే కూటమి ప్రధాని అయిన వాజ్ పేయ్ చంద్రబాబుకు ఎంతో గౌరవం ఇస్తూ ఉండేవారు. అలా జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పిన చంద్రబాబు ఇపుడు మోడీ అమిత్ షాలకు చేదు అయిపోయారు అంటే అది బాబు చేసుకున్న స్వయంకృతాపరాధం అని అంటున్నారు. బాబు అవకాశ రాజకీయాల మూలంగానే ఈ రోజు జాతీయ స్థాయిలో ఆయన ఏ కూటమితోనూ భుజం కలిపి ముందుకు నడవలేని పరిస్థితి ఏర్పడింది అని అంటున్నారు. ఒక వైపు రెండు రోజుల పాటు బెంగళూరులో విపక్ష కూటమి మీటింగ్ చాలా ఇంటరెస్టింగ్ గా జరిగింది. ఈ భేటీకి మొత్తం ఇరవై ఆరు పార్టీలు హాజరయ్యాయి. అలాంటి భేటీకి కూడా బాబుని పిలవలేదు. ఒకనాడు యునైటెడ్ ఫ్రంట్ ని ఏర్పాటు చేసి దానికి కూడా బాబు కన్వీనర్ గా ఉన్నారు. కూటములను జాతీయ స్థాయిలో కట్టడంలో బాబుకు ఉన్న విశేష అనుభవాన్ని ఎవరూ కాదన లేరు. అంతే కాదు 2018 నుంచి కాంగ్రెస్ తో చెట్టాపట్టాలు వేసుకుని తిరిగారు బాబు రాహుల్ తో కలసి జాయింట్ ప్రెస్ మీట్లను ఏర్పాటు చేశారు. తెలంగాణాలో కాంగ్రెస్ తో కలసి పొత్తులు పెట్టుకుని పోటీ చేశారు. ఇటువంటి నేపధ్యం ఉన్న చంద్రబాబు 2019 ఎన్నికల తరువాత మరోసారి మోడీ ప్రధాని కావడంతో విపక్ష కూటమి వైపు చూడడం మానుకున్నారు. గడచిన నాలుగేళ్లుగా ఆయన బీజేపీ వైపే ఉండాలని భావిస్తూ అనుకూల ధోరణిని ప్రదర్శిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో చంద్రబాబును నమ్మదగ్గ నేస్తంగా విపక్ష కూటమి భావించడంలేదని అందుకే ఆయన్ని గత రెండు మీటింగులకు పిలవలేదని అంటున్నారు. సరే బీజేపీ పొత్తు కోసం చూస్తున్న బాబుకు ఆ పార్టీ అయినా పిలిచి పెద్ద పీట వేసిందా అంటే అదీ లేదు. ఎన్డీయే ఏర్పాటుని తలచుకున్న మోడీ వాజ్ పేయి అద్వానీల సేవలను కూటమి వెనక వారు చేసిన కృషిని తలచుకున్నారు కానీ వ్యవస్థాపక సభ్యుడు అయిన చంద్రబాబుని మాత్రం కనీసంగా ప్రస్తావించలేదు అంటే బీజేపీ బాబు పట్ల ఏ విధంగా వ్యవహరిస్తోందో అన్నది అర్ధం అవుతోంది. ఒకనాడు మోడీ అమిత్ షాలను ఘాటుగా విమర్శించి ఎన్డీయే నుంచి బయటకు వెళ్ళిన బాబు అలా ఊరుకుంటే బాగుండేది కానీ ఆయన కాంగ్రెస్ కూటమితో చేతులు కలపడం మోడీని ఓడిస్తామని దేశమంతా తిరిగి ప్రచారం చేయడం వంటివి గుర్తున్నాయి కాబట్టే బీజేపీ ఆయన్ని దూరం పెట్టింది అని అంటున్నారు. అంతే కాదు రాహుల్ తో కలసి మీటింగ్స్ నిర్వహించిన బాబు ఏకంగా తెలంగాణాలో పొత్తు కూడా పెట్టుకున్నారు. మరోసారి బాబు ఇలాంటి అవకాశ వాద రాజకీయాలకు పాల్పడరు అన్న నమ్మకం లేనందువల్లనే బీజేపీ ఆయనను దూరం పెట్టిందని శాశ్వతంగా ఎన్డీయే తలుపులు మూసేసింది అని అంటున్నారు. ఇక మీదట బీజేపీతో టీడీపీకి పొత్తులు అయితే కుదరకపోవచ్చు అని అంటున్నారు. ఒక విధంగా ఇది టీడీపీకి బాబుకు ఆశాభంగం అయిన పరిణామంగానే చూడాల్సి ఉంటుంది. అని అంటున్నారు. దీని మీద బాబు ఏమి చేస్తారు అన్నది చూడాల్సి ఉంది.

# వెనుకబడిన మరియు బడుగు ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం మరియు సాధికారత కోసం మంత్రిత్వ శాఖ ఆదేశిక అంశాలపై చర్చ

న్యూఢిల్లీ, జులై 20:వికలాంగుల సాధికారత విభాగంలో, పండిట్ దీనదయాళ్ అంత్యోదయ భవన్, సీ జీ ఓ కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూఢిల్లీ-110003లోని 5వ అంతస్తులో, 2023 జూలై 19వ తేదీ ఉదయం 11.00 గంటలకు కెనడా ఎంప్లాయిమెంట్ డెవలప్‌మెంట్ డిప్యూటీ మినిస్టర్, ఆండ్రూ బ్రౌన్ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖల కార్యదర్శులు శ్రీ రాజేష్ అగర్వాల్, వికలాంగుల సాధికారత విభాగం కార్యదర్శి మరియు సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ కార్యదర్శి శ్రీ సౌరభ్ గార్గ్ ఇద్దరితో సమావేశం జరిగింది. వెనుకబడిన మరియు బడుగు ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం మరియు సాధికారత కోసం మంత్రిత్వ శాఖలకు సంబంధించిన అంశాలు కార్యకలాపాలు తెలుసుకోవడం చర్చ ఉద్దేశ్యం.

ఇతర విషయాలతో పాటు చర్చల సందర్భంగా, నైపుణ్య శిక్షణ మరియు వికలాంగుల ఉపాధికి సంబంధించి ఉత్తమ అభ్యాసాలు మరియు సవాళు, వృద్ధుల కోసం సామాజిక భద్రతా పథకాలు/కార్యక్రమాలు, పెన్షన్, స్కాలర్‌షిప్‌లు, నిరాశ్రయులైన జనాభా కోసం ప్రోగ్రామ్‌లు వంటి అంశాలు ఇరు పక్షాల నుండి పంచుకోబడ్డాయి. డీ ఈ పీ డబ్ల్యు డీ మరియు డీ ఓ ఎస్ జే ఈ కార్యదర్శులు ఇద్దరూ భారతదేశ డిజిటల్ డీ బీ టీ ద్వారా లబ్ధిదారులకు డిజిటల్/ డీ బీ టీ మోడ్ ద్వారా ప్రభుత్వం ద్వారా ప్రయోజనాలు నేరుగా చెల్లింపుపై ప్రత్యేకంగా వివరించారు.

# తక్షణ రక్షణకు కాల్ '181'-సాయిచౌదరి




వికారాబాద్ జూలై 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: రోడ్ల వెంట వెళ్తుంటే ఆకతాయిలు అల్లరి చేస్తున్నా, కాలేజీల వద్ద పోకిరిలు ఏడిపిస్తున్న, అత్తింట్లో వేధిస్తున్న, ఆన్లైన్, ఫేస్బుక్లో అసభ్యకర పోస్టింగ్లు పెడుతూ ఇబ్బంది పెడుతున్న, '181'కు కాల్ చేయాలని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ కార్యదర్శి సాయిచౌదరి అన్నారు. వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం నందు హెల్ప్ లైన్ 181 వాల్ పోస్టర్ను ఆవిష్కరిస్తూ, మహిళా సంక్షేమంతో పాటు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేసి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, దాడులు, వరకట్న వేధింపులు, హత్యలు, ఆత్యాచారాలు, గృహహింస, ఈవ్ టీజింగ్, లైంగిక వేధింపుల నుండి బయటపడేందుకు హెల్ప్ లైన్ కు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చని, ఏ వయసు మహిళలైనా దీని ద్వారా సేవలు పొందవచ్చని, నిరాదరణకు గురైన మహిళలకు తాత్కాలికంగా వసతి కల్పించడంతోపాటు కౌన్సిలింగ్ సైతం ఇస్తారని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ కార్యదర్శి సాయి చౌదరి అన్నారు. గ్రామాలలో బాల్య వివాహాలు చేస్తే వెంటనే 181కి ఫోన్ చేసి సమాచారాన్ని అందజేయవచ్చు అని, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామానికి వెళ్లి బాల్య వివాహం చేయవద్దని సూచిస్తారని, అమ్మాయి తల్లిదండ్రులకు అంగీకరించే విధంగా నచ్చ చెబుతారని, పెళ్లి నిలిపి వేస్తున్నామని అమ్మాయి తల్లిదండ్రులతో లిఖితపూర్వక హామీ తీసుకుంటారని, తల్లిదండ్రులు వినని పక్షంలో పోలీసుల సహకారాన్ని తీసుకొని వివాహాన్ని నిలిపివేస్తారని ఈ విధంగా బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేయడంలో 181 కీలక పాత్ర పోషిస్తుందని సాయి చౌదరి అన్నారు. ఈ హెల్ప్ లైన్ సెంటర్ గురించి అవగాహన కోసం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ విస్తృత ప్రచారం చేసేందుకు సన్నదమవుతున్నదని, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు తెలిసేలా వాల్ పోస్టర్ ద్వారా ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టామని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ కార్యదర్శి సాయి చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమనకు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి సత్యనారాయణ గౌడ్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు
పాలపిట్ట బుక్స్ ఆధ్వర్యంలో
జాలాది రత్నసుధీర్ రచించిన కథాసంకలనం

## మనసు పలికిన ...




ఆవిష్కరణ సభ

సభాధ్యక్షత : శ్రీ.సి.ఎస్. రాంబాబు (కథారచయిత)
ముఖ్య అతిథి - ఆవిష్కర్త : ఆచార్య కొలకలూరి ఇనాక్ (పూర్వ ఉపకులపతి - శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం) పద్మశ్రీ పురస్కార గ్రహీత
ఆత్మీక అతిథులు : శ్రీ.ఎ. దినకర బాబు, ఐఏఎస్. రిటైర్డ్
శ్రీ విహారి, రచయిత, విమర్శకులు
శ్రీ గుడిపాటి, ఎడిటర్, పాలపిట్ట, సాహిత్య మాసపత్రిక

వేదిక
రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ (మొదటి అంతస్థు), హైదరాబాద్

సమయం : 21-07-2023, శుక్రవారం, సాయంత్రం 6.00 గంటలకు


# అధికార బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్

## -బీఆర్ఎస్‌ను పార్టీని వీడనున్న మాజీ ఎమ్మెల్యే నెమరుగొమ్ముల సుధాకర్ రావు

అధికార బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకుడు నెమరుగొమ్ముల సుధాకర్ రావు బీఆర్ఎస్‌ను వీడనున్నారు. సుధాకర్ రావు గత కొద్దిరోజులుగా బీఆర్ఎస్‌లో అసంతృప్తితో ఉన్నారు. పలుమార్లు ఎమ్మెల్సీ ఇస్తామంటూ మాటల తప్పడంతో సీఎం కేసీఆర్ తీరుపై సుధాకర్ రావు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్‌ను వీడాలని నిర్ణయించిన సుధాకర్‌రావు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. దీనిపై ఇప్పటికే కాంగ్రెస్ నేతలతో మాజీ ఎమ్మెల్యే మంతనాలు కూడా జరిపినట్లు తెలుస్తోంది. దీంతో సుధాకర్ రావు త్వరలోనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.కాగా.. ఇప్పటికే బీఆర్ఎస్‌లోని పలువురు అసంతృప్త నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వస్తున్న వార్తలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా నిలిచాయి. గద్వాల జడ్పీచైర్ పర్సన్ తిరుపతయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, సునీల్ రెడ్డి తదితరులు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిసింది. ఇప్పటికే బీఆర్ఎస్ నేత తీగల కృష్ణారెడ్డితో ఠాక్రే సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఆయన కాంగ్రెస్‌లో చేరికపై ఇవాళ స్పష్టత రానుంది. కృష్ణారెడ్డితో పాటు ఆయన కోడలు, రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ అనితారెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరే అవకాశముంది. అలాగే ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదరరెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, వికారాబాద్ జడ్పీ ఛైర్‌పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి, ఎనుగు రవీందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# పెట్రోల్ ధరలు ఏపీలోనే అధికం.. వెల్లడించిన కేంద్రం

న్యూఢిల్లీ జూలై 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు మండిపోతున్న విషయం తెలిసిందే. పెట్రోల్ ధరల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో నిలవగా, డీజిల్ రేట్లలో లక్షద్వీప్ తొలి స్థానంలో నిలిచింది. ఏపీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 111.87 గా ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. లక్షద్వీప్‌లో లీటర్ డీజిల్ ధర రూ. 103. 08గా ఉంది. అరుణాచల్ ప్రదేశ్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ. 92.78 గా ఉంది. పెట్రోల్, డీజిల్, ఇతర పెట్రోలియం ఉత్పత్తులను దేశమంతా ఒకే ధరల విధానం ప్రవేశపెట్టే అవకాశం ఉందా? అని రాజస్థాన్‌కు చెందిన బీజేపీ ఎంపీ రాహుల్ కశ్వాన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ వివరాలు వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ఒకే చమురు ధరల విధానం ఇప్పటి వరకు లేదన్న ఆయన.. ఆయా రాష్ట్రాల్లో పన్ను ఆధారంగా ధరలు ఉన్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా జులై 18వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల రాజధాని నగరాలు, ముఖ్య పట్టణాల్లో ఉన్న పెట్రోల్, డీజిల్ ధరల వివరాలను కేంద్రం వెల్లడించింది. ఏపీ కంటే తెలంగాణలోనే పెట్రోల్ డీజిల్ ధరలు తక్కువగా ఉన్నాయి. తెలంగాణలోని హైదరాబాద్ నగరంలో లీటర్ పెట్రోల్ ధర రూ. 109.66 కాగా, డీజిల్ ధర రూ. 97.82గా ఉంది. కేరళ రాష్ట్రంలో లీటర్ పెట్రోల్ ధర రూ. 109.73 కాగా, డీజిల్ ధర రూ. 98.53గా ఉంది.

# ఈటల రాజేందర్‌పై బీజేపీ జాతీయ నాయకత్వం సీరియస్

హైదరాబాద్ జూలై 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను కలవటంపై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై జాతీయ నాయకత్వం సీరియస్ అయ్యింది.

పార్టీ నుంచి సస్పెండ్ అయిన రాజాసింగ్ ఇంటికి వెళ్ళడం సరి కాదంటూ ఈటలకు అధిష్టానం హితవు పలికింది. ఒక వర్గాన్ని కించపరిచేలా మాట్లాడినందుకు గత ఆగస్టులో రాజాసింగ్‌ను బీజేపీ హైకమాండ్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.కాగా.. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇటీవల మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావుతో సమావేశమవ్వడంతో పార్టీ బోతున్నారంటూ ఊహగానాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో రాజాసింగ్ నివాసానికి బీజేపీ ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ బుధవారం వెళ్లి కలిశారు. గోషామహల్ నియోజకవర్గంలో బీజేపీ నాయకులు.. కార్పొరేటర్ పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని ఈటల దృష్టికి రాజాసింగ్ తీసుకెళ్లారు. తనపై హైకమాండ్ విధించిన సస్పెన్షన్‌పై ఈటలతో రాజాసింగ్ చర్చించారు. సస్పెన్షన్ ఎత్తివేసేలా అధిష్టానాన్ని కోరతానని రాజసింగ్‌కు ఈటల రాజేందర్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.

# తక్కువ ఖర్చులో పరిశుభ్ర ఇంధన ( క్లీన్ ఎనర్జీ) పరిష్కారాలకు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పిలుపు

న్యూఢిల్లీ, జులై 20:గోవాలో బుధవారం నాడు 40కి పైగా దేశాల ప్రతినిధులు పాల్గొన్న క్లీన్ ఎనర్జీ (సిఇ ఎం-14) 8వ మిషన్ ఇన్నోవేషన్ (ఎంఐ-8) సమావేశంలో కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) , పీఎంవో, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ, స్పేస్ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, తక్కువ ఖర్చులో పరిశుభ్రమైన ఇంధనం కోసం పరిష్కారాలు కనుగొనాలని పిలుపు ఇచ్చారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, బలమైన ప్రభుత్వ/ ప్రైవేట్ భాగస్వామ్యం ప్రస్తుత అవసరం అని ఆయన అన్నారు. ఈ దిశగా ప్రధాని నరేంద్ర మోదీ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు.

2018లో ఏర్పాటు చేసిన క్లీన్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ఇంక్యుబేషన్ సెంటర్(సిఇఐఐసీ) 45 స్టార్టప్ లను ఇంక్యుబేషన్ చేసిందని, ఇప్పటికే 35 పేటెంట్లను దాఖలు చేసిందని ఈ సమావేశం లో ఆతిథ్య దేశం భారత్ కు భారత్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. 10 స్టార్టప్ లు తమ ఉత్పత్తులను వాణిజ్యీకరించాయని, కొన్ని స్టార్టప్ లు రూ.20 కోట్లకు పైగా నిధులను సమీకరించాయని, వీటిలో 20 స్టార్టప్ లు ఇప్పుడు వాణిజ్యంగా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

క్లీన్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ఇంక్యుబేషన్ సెంటర్ ను సిఇఐఐసి అని పిలుస్తారని, ఇది. మిషన్ ఇన్నోవేషన్ బహుళపక్ష కార్యక్రమం కింద 2018 లో డిబిటి / బిఐఆర్ఎసి, టాటా ట్రస్ట్ , టాటా పవర్ సంయుక్తంగా స్థాపించిన మొట్టమొదటి అంతర్జాతీయ ఇంక్యుబేషన్ సెంటర్ అని డాక్టర్ జితేంద్ర సింగ్ గుర్తు చేశారు. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ ను ప్రోత్సహించడంలో భారత ప్రభుత్వం నుంచి బలమైన ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్య నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు.

ఈ ఇంక్యుబేటర్ విస్తృత శ్రేణి క్లీన్ ఎనర్జీ ఆవిష్కరణలకు మద్దతు ఇస్తుందని, ఎంఐ లక్ష్యాలకు అనుగుణంగా దృష్టి పెడుతుందని మంత్రి చెప్పారు. ఇంక్యుబేటర్ అధునాతన ప్రయోగశాలలు, పరికరాలు, నిపుణులు, మార్గదర్శకుల పూల్ ను, పైలట్లను నిర్వహించే అవకాశంతో లైవ్ టెస్ట్ బెడ్ లకు ప్రాప్యతను అందిస్తుంది. కీలక ఎకోసిస్టమ్ యాక్టర్స్ తో నెట్ వర్క్, సీడ్ ఫండ్ సపోర్ట్, స్కేల్ అప్ ఇన్వెస్ట్ మెంట్స్ వంటి అవకాశాలను కూడా కల్పిస్తోంది.

టెక్నాలజీ ఆవిష్కరణకు గాను సిఇఐఐసి ఇంక్యుబేషన్ స్టార్టప్ 'తకాచార్'ను జీబీపీ 1 మిలియన్ ఎర్త్ షాట్ ప్రైజ్ విన్నర్ గా ఎంపిక చేసినట్లు డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రకటించారు.

క్లీన్ ఎనర్జీ ఇంక్యుబేటర్ పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ ల పైప్ లైన్ ను గుర్తించడానికి ,సృష్టించడానికి అనువర్తనాల కోసం 3 టెక్టోనిక్ కాల్స్ ను ప్రారంభించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. క్లీన్ ఎనర్జీ రంగంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు పరిశ్రమలు, అంతర్జాతీయ భాగస్వాములతో కలిసి పనిచేయడానికి భారత ప్రభుత్వ నిబద్ధతకు, సహకారానికి ఇది నిదర్శనమన్నారు.

సుస్థిర భవిష్యత్తు కోసం పర్యావరణ అనుకూల, సరసమైన, స్కేలబుల్ పరిష్కారాలను సృష్టించడానికి ఈ విజయవంతమైన పిపిపి నమూనా ఇతర రంగాలలో ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవటానికి ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. అంకుర సంస్థల ద్వారా నూతన ఆవిష్కరణలను పెంచడానికి ఇతర భాగస్వాములతో అనుసంధానం కావడానికి భారతదేశం ఎదురు చూస్తోందని ఆయన అన్నారు.

# ఎన్‌డిడిబి ఆనంద్‌లో జి 20 వ్యవసాయ వర్కింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సింపోజియం

న్యూఢిల్లీ, జులై 20:ఆజాదీ కా అమృత్ మహోత్సవ్, ఉ20అగ్రికల్చర్ వర్కింగ్ గ్రూప్ (ఏడబ్ల్యూజి) ఆధ్వర్యంలో, కేంద్ర ఫిషరీస్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమల మంత్రి శ్రీ పర్షోత్తమ్ రూపాలా, ఎన్‌డిడిబి, ఆనంద్‌లో నిన్న సస్టైనబుల్ లైవ్‌స్టాక్ ట్రాన్స్‌ఫర్మేషన్‌పై అంతర్జాతీయ సింపోజియం ప్రారంభించారు.

సింపోజియం నిర్వహించినందుకు ఎన్‌డిడిబిని శ్రీ రూపాలా అభినందించారు. పశుసంవర్ధక రంగంలో సాంకేతికత పాత్రను నొక్కి చెప్పారు. సుస్థిర పరివర్తన కోసం పశుసంవర్ధక రంగంలో వివిధ ఆవిష్కరణలను వ్యాప్తి చేయడానికి సింపోజియం చర్చలు సహాయపడతాయని ఆయన అన్నారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమ కోసం ప్రధాన మంత్రి ఆలోచనలతో కూడిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పశుసంవర్ధక శాఖను స్వతంత్ర మంత్రిత్వ శాఖగా మార్చారని, ఇది ఈ రంగం వృద్ధికి గణనీయంగా దోహదపడిందని శ్రీ రూపాలా అన్నారు. మొబైల్ వెటర్నరీ యూనిట్ల విస్తరణ, జాతి వృద్ధి క్షేత్రాలు, ఎన్ఏడిసిపిలు దీనికి ఉదాహరణలని. కోవిడ్ ప్రపంచాన్ని అతలాకుతలం చేయడానికి ఒక సంవత్సరం ముందు పశువులకు టీకాలు వేయడానికి కూడా ప్రధాని నిధులు కేటాయించారని తెలిపారు.

డిఏహెచ్డి కార్యదర్శి శ్రీమతి అల్కా ఉపాధ్యాయ మాట్లాడుతూ, రైతులు, ఈ రంగానికి సంబంధించిన ఇతర వాటాదారుల సంఖ్య, జీవనోపాధులు, ఆహార భద్రత, ఉత్పత్తి వ్యవస్థల ప్రాముఖ్యతను అందించడంలో దాని పాత్రను పరిగణనలోకి తీసుకుంటే పశుసంవర్ధక రంగంలో స్థిరమైన పరివర్తన మరింత సందర్భోచితంగా మారుతుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ సంభావ్య వాటాదారులందరినీ ఒకచోట చేర్చడానికి ఇది ఒక ఆదర్శవంతమైన కార్యక్రమమని తెలిపారు.

ఎన్డిడిబి ఛైర్మన్ డాక్టర్ మినేష్ షా తన స్వాగత ప్రసంగంలో, పశు సంవర్ధక రంగాన్ని మరింత నిలకడగా మార్చడానికి, మరింత సమర్థవంతమైన, కలుపుకొని, స్థితిస్థాపకంగా, స్థిరమైన రంగంగా రూపుదిద్దేందుకు నిపుణుల మధ్య విస్తృతంగా చర్చలు జరగాలని చెప్పారు - 'మెరుగైన ఉత్పత్తి, మెరుగైన పోషకాహారం, మెరుగైన పర్యావరణం, మెరుగైన జీవితం.' ఈ సింపోజియం ఖచ్చితంగా మనందరికీ పరస్పరం నేర్చుకోవడానికి, ఒక వ్యూహాన్ని రూపొందించడానికి, అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందిన దేశాలు ఎదుర్కొంటున్న కొన్ని సమకాలీన సవాళ్లను పరిష్కరించడానికి ఇది ఒక మంచి వేదికను అందిస్తుందని తెలిపారు.

జీవనోపాధికి, పోషకాహారం, ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి భారతదేశం నిరంతరం డెయిరీని ఉపయోగించుకుందని ఇంటర్నేషనల్ డైరీ ఫెడరేషన్ (ఐడిఎఫ్) డైరెక్టర్ జనరల్ కరోలిన్ ఎమాండ్ అన్నారు. పరివర్తనను పెంచడానికి నిర్దిష్ట ఉదాహరణఉన్నాయని, ఈ రంగం చాలా అవకాశాలను కలిగి ఉందని తెలిపారు. పశుసంపద పాత్రను గుర్తించడం, రంగంపై ఖర్చును పెంచడం ముఖ్యమైనదని తెలిపారు.

పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ (డిఏహెచ్డి), ఫిషరీస్ మంత్రిత్వ శాఖ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, భారత ప్రభుత్వం; నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్డిడిబి); ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ సంయుక్తంగా 2 రోజుల పాటు కార్యక్రమాన్ని నిర్వహించాయి.

# విపత్తుల సమయంలో ఎన్.డీ.ఆర్.ఎఫ్ పాత్ర కీలకం

**- ఆగస్ట్ 5 వరకు విపత్తుల నుండి కాపాడుకోవడంపై అవగాహన కార్యక్రమాలు-అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్**



సంగారెడ్డి, జూలై 20 (నేటినిజం ప్రతినిధి): అనుకోని రీతిలో విపత్తులు సంభవించిన సమయాల్లో ఎన్.డీ.ఆర్.ఎఫ్ (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) నిర్వర్తించే పాత్ర ఎంతో కీలకమైనదని అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. ఎన్.డీ.ఆర్.ఎఫ్. విజయవాడ 10వ బెటాలియన్ ఇన్స్పెక్టర్ ముఖేష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో 15 రోజుల పాటు వివిధ ప్రాంతాలలో ప్రజలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులకు విపత్తులు సంభవించినప్పుడు ఏ విధంగా కాపాడుకోవాలన్న అంశంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందంతో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, మానవ తప్పిదాల వల్ల వివిధ రకాలైన విపత్తులు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, అప్పటికప్పుడు ప్రాణ నష్టం జరగకుండా ఏ విధంగా కాపాడాలి, ముందస్తు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై ఎన్. డీ.ఆర్. ఎఫ్.టీమ్ ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ముఖ్యంగా పేలుళ్లు సంభవించినప్పుడు, ప్రమాదకర రసాయనాలు విడుదలైన సందర్భాల్లో ఎలా వ్యవహరించాలి, ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని ఎలా కాపాడాలి, ప్రమాదం జరగకుండా ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఎన్.డీ.ఆర్.ఎఫ్ బృందం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పలు రకాల విపత్తులపై మాక్ డ్రిల్ ప్రదర్శనలు నిర్వహించి విద్యార్థులకు, ప్రజలకు,యువతకు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు విపత్తుల పట్ల అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అధిక వర్షాలతో జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. గజ ఈతగాళ్లకు సంబంధించిన వివరాలను మున్సిపల్ కమిషనర్, ఆయా తాసిల్దారులు, ఎంపీడీవోలకు అందజేయాలని మత్స్యశాఖ అధికారికి సూచించారు. ప్రమాదాలు, విపత్తులు జరిగినప్పుడు సాధారణ పౌరులు కూడా తమవంతు బాధ్యతగా తక్షణమే స్పందించాలని, పోలీస్, అగ్నిమాపక శాఖలకు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు. ఎంత త్వరగా స్పందిస్తే, అంత ఎక్కువగా ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని తెలిపారు.

అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి మాట్లాడుతూ గతంలో జిల్లాలో జరిగిన పలు అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఎక్కువగా సంభవించే వైపరీత్యాలను ఎదుర్కోవడానికి స్థానికంగా ఏం చేయాలన్నది ప్రణాళికతో ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాలు, హెవీ రేన్స్, ఫ్యాక్టరీలలో కెమికల్ ప్రమాదాలు సంభవించినప్పుడు వారి సహకారంతో ప్రజలను కాపాడాలన్నారు. జరగబోయే ప్రమాదాల గురించి ప్రజలను అప్రమత్తం చేయాలని, 15 రోజులపాటు నిర్వహించు ఆయా కార్యక్రమాలు అందరి సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని మాధురి కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ నగేష్, డిఇఓ, మున్సిపల్ కమిషనర్, తార డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, పోలీస్, ఫైర్, యూత్ వెల్ఫేర్, మెప్మా వైద్య ఆరోగ్యశాఖ, పంచాయితీ, ఎంప్లాయిమెంట్, అటవీ శాఖల అధికారులు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్, తహసీల్దారులు, ఎంపీడీవోలు, జైల్ సూపరిండెంట్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలోని ప్రజాప్రతినిధులు సమన్వయంతో చెరువులు, వాగుల, మరియు ప్రాజెక్టుల నీటి నిలువల గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**-ప్రజలందరూ అధిక వర్షాల మూలాన అప్రమత్తంగా ఉండాలి**
**-అత్యవసరం అయితే తప్పా ప్రజలు ఎవ్వరూ బయటకు రావద్దు**
**-సహాయక చర్యల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనాలి**
**-కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క గారు**

ములుగు , జులై 20:(నేటినిజం ప్రతినిధి): ములుగు నియోజక వర్గం లో భారీ వర్షాలు ఉన్నందున గ్రామాలలో పాత ఇండ్లు, గుడిశ లలో, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే నది తీరా గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను నదులలోకి,వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని

భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో ఉన్న వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ.. ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉంటుదని కాబట్టి రోడ్డు రవాణా,విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్, రెవెన్యూ, ఆర్ ఉ బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు



# ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఉండేలా చంద్రబాబు కార్యాచరణ

అమరావతి జూలై 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: పార్టీ ముఖ్యనేతలతో అధినేత చంద్రబాబు నాయుడు గురువారం సమావేశమయ్యారు. వచ్చే ఎన్నికలకు సన్నద్ధతపై దాదాపు మూడు గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలతో పాటు కార్యకర్తలు - నేతలకు భవిష్యత్తుకు గ్యారంటీ ఉండేలా చంద్రబాబు కార్యాచరణ ప్రకటించారు. ప్రభుత్వపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఓటు రూపంలో మార్చుకునే మెకానిజం వ్యవస్థను నేతలకు అధినేత వివరించారు. బూత్ స్థాయి నుంచి ఇన్‌చార్జ్ వరకూ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకునేలా కార్యాచరణను ప్రకటించారు. ప్రతీ ఇన్‌చార్జ్ పనితీరుపై రెండేసి సర్వేలు నిర్వహిస్తూ ప్రతి నెలా నివేదిక ఇచ్చే ప్రక్రియకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ప్రతీ నియోజకవర్గంలో గత మూడు ఎన్నికల ఫలితాలు విశ్లేషించి తాజా పరిస్థితులకు తగ్గట్టుగా నేతలకు యాక్షన్ ప్లాన్‌ను కమిటీలు ఇవ్వనున్నాయి. ఇందుకోసం ప్రతీ నియోజకవర్గానికి బ్యాకాఫీస్ బృందంగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశారు. బూత్ కమిటీలు, క్లస్టర్ ఇన్‌చార్జ్ యూనిట్ ఇన్చార్జ పనితీరును కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పరిశీలించనున్నారు. ఏ స్థాయిలో పొరపాటు ఉంటే ఆ స్థాయిలో తప్పులు సరిదిద్దుకునేలా ప్రతినెలా నివేదికలు ఇవ్వనున్నాయి. బూత్ స్థాయి నుంచి ఇంఛార్జి స్థాయి ప్రతీ ఒక్కరి పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన ప్రాధాన్యత ఇచ్చి పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

# డిప్లమా సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి, జులై 20 (నేటినిజం ప్రతినిధి): పదవ తరగతి పాసై "పాలిసెట్, 2023 రాసిన వారు, రాయని వారు ప్రభుత్వ పాలిటెక్నిక్ సంగారెడ్డి కళాశాలలో మిగిలిన డిప్లొమా ఇన్ ఇఇఇ, మరియు ఇఇఇ సీట్ల స్పాట్ అడ్మిషన్స్ కోసం ఈనెల 25 నుండి 27వ తేది వరకు కళాశాలలో చేరుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ సీట్ల వివరాలు నోటీస్ బోర్డుపై ప్రదర్శించినట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 28న స్పాట్ అడ్మిషన్ ఉంటుందని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ కొరకు వచ్చే అభ్యర్థులు వరిజినల్ సర్టిఫికెట్స్, ఒక సెట్ జిరాక్స్ కాపీలు తీసుకురావాలని, వెంటనే ఫీజు చెల్లించాలని తెలిపారు.

# రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్

**- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్**




తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్ యావత్తు దేశానికే ఆదర్శంగా నిలుస్తుంటే కొందరు కండ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్ ధ్వజమెత్తారు. ఆరుగాలం కష్టించే రైతుకు సర్కారు కల్పిస్తున్న సౌలతులకు కోతలు పెట్టాలని కత్తులు నూరుతున్నారని, వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణను మలచిన రైతుల పాలిట దేవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. అటువంటి కరెంటును ఎనిమిదో వంతుకు.. అంటే 3 గంటలకు తగ్గిస్తే సరిపోతుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తన మనసులోని మాటను బయట పెట్టారని, తద్వారా రైతుల బతుకులు మళ్లీ ఆగం చేస్తామని చెప్పకనే చెప్తున్నారని దుయ్యబట్టారు.

అంతూపొంతూ లేకుండా మాట్లాడే రేవంత్ రెడ్డి తను చెప్పిన మూడు గంటల కరెంటు ఎప్పుడెప్పుడు ఇస్తారో చెప్పగలరా అని ప్రశ్నించారు. అరకొర సరఫరాతో, నిత్యం కోతలతో రైతును ఉసూరుమనిపించిన రోజులు మళ్లీ రావాలంటున్నారా ? అర్ధరాత్రి, అపరాత్రి బాయిల కాడికి రైతులు పరుగులు పెట్టే రోజులు రావాలా? ఈ కష్టాల నుంచి రైతులను విముక్తి చేసేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుగా కరెంటు ఉత్పత్తిని చక్కదిద్ది, రైతులకు ఎల్లవేళలా మీట నొక్కితే మోటరు తిరిగే పకడ్బందీ సరఫరా వ్యవస్థను ఏర్పాటుచేశారని తెలిపారు.

రైతు కేంద్రంగా తెలంగాణలో అమలవుతున్న పథకాలను ఇరుగుపొరుగు రాష్ట్రాల రైతులు సైతం మెచ్చుకుంటున్న సందర్భాన, అలాంటివి తమకూ కావాలని డిమాండ్ చేస్తున్న సంగతి వారికి తెలియదా? దేశమంతటా ఇక్కడి పథకాలపై ఆసక్తికరంగా చర్చించుకుంటున్న విషయం మర్చిపోయారా అని ధ్వజమెత్తారు. ప్రజాభిమానం చూరగొన్న బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలకు కాంగ్రెస్ పార్టీ ఎసరు పెట్టాలని చూస్తే కర్రుకాల్చి వాతలు పెట్టే అదను కోసం తెలంగాణ రైతు ఎదురుచూస్తున్నారని చెప్పారు.

# ప్రజారవాణాపై మంత్రి పువ్వాడ సమీక్ష



ఖమ్మం, జులై 20: (నేటినిజం ప్రతినిధి): ప్రజలకు మెరుగైన ప్రజారవాణాతో పాటు సంస్థను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం హైద్రాబాద్ లో రవాణా, మెట్రో, ఆర్టీసి సంస్థల ఉన్నతాధికారు లతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఆర్టీసీలో కొనాగుతున్న ఎలక్ట్రిక్ బస్సు లు, వాటి నిర్వహణ, పనితీరు, ఇంకా సర్వీస్ లు అవసరం అయ్యే రూట్లు, రావాల్సిన ఎలక్ట్రిక్ బస్సులు, మెట్రో, రవాణా శాఖలో కొనసాగ ుతున్న ఆన్లైన్ సేవలు, వాటి నుండి వచ్చిన ఆదా యం, ఇంకా ప్రవేశ పెట్టతలచిన ఆన్లైన్ సేవలు తదితర అంశాలపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# అన్ని రాజకీయ పార్టీలు బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలి

**- బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ డిమాండ్**
**-బిఆర్ఎస్ పార్టీ 23 సంవత్సరాల ప్రస్థానంలో తొలిసారి బీసీల సమావేశం ఏర్పాటు**
**-బిసి సంక్షేమ సంఘం తోలి విజయం**



హైదరాబాద్ జూలై 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );రాబోయే ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ ముఖ్యమంత్రి అబ్యర్తిని ప్రకటించాలని, అలాగే బీసీలకు జనాబా ప్రతి పదికన 60 అసెంబ్లీ సీట్లు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేసారు.గురువారం బిసి భవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల సుధాకర్ ముదిరాజ్, నీలా వెంకటేష్, అంజి లతో కలిసి మాట్లాడారు. బిసి ఇట్టి అంశాన్ని ఉద్యమ దిశగా తీసుకుని భారీ బహిరంగ సభకు సమ్మతమవుతున్న సమయంలో బిఆర్ఎస్ పార్టీ బీసీ ప్రజాప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించడం వట్ల ఆయన ప్రతిస్పందించారు. టిఆర్ఎస్/ బిఆర్ఎస్ పార్టీ 23 సంవత్సరాల ప్రస్థానంలో తొలిసారి బీసీల పేర సమావేశం ఏర్పాటుచే స్థితి రావటం రాబోయే బిసి రాజ్యాధికారానికి తొలి సూచకం అని ఆయన హర్షం వ్యక్తం చేసారు. తెలంగాణ నినాదం ప్రజా బహుళయంలో బలంగా వెళ్లే 1995 - 2004 సమయంలో నాటి టిడిపి ప్రభుత్వం అసెంబ్లీలో తెలంగాణను ఆ ప్రకటితంగా నిషేధించినట్లే గత 23 సంవత్సరాలుగా బీసీ పదాన్ని ఉచ్చరించడానికి కూడా గజగజలాడే ఇష్టపడని ముఖ్యమంత్రి స్వయంగా ఆయనే బీసీల బహిరంగ సమావేశానికి ప్రోత్సహించే స్థితి రావడానికి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘమే కారణమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజకీయాలకు అతీతంగా బీసీ డిమాండ్ల సాధనకై 5 లక్షల మందితో చారిత్రాత్మక సమావేశానికి తయారవుతూ, రాష్ట్రంలోని అన్ని పార్టీల బిసి ముఖ్యుల ప్రత్యక్ష సహకారం శ్రమిస్తున్న సమయంలో సహకరించడానికి బహిరంగంగా తిరస్కరించిన ప్రభుత్వం బీసీ డిమాండ్లను బీసీల ఐక్యతను దెబ్బ తినే విధంగా ఈ కుటిల నీతిని రచించాయని ఆయన విమర్శించారు. ప్రతిపాదిత టిఆర్ఎస్ బీసీల సమావేశంలో నేటి ప్రధాన ఎన్నికల డిమాండ్ లైన బీసీ ముఖ్యమంత్రి, బీసీలకు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో 60 టికెట్లు కై ఉద్యమించాలని నిర్వహణలకు డిమాండ్ చేశారు. అదేవిధంగా సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తీసిన బీసీల జన, కుల గణనాను ప్రకటించి సాధికారిత తీసుకురావడానికి ఈ సమావేశాన్ని వినియోగించుకోవాలని ,స్థానిక సంస్థలతో సహా విద్య, ఉద్యోగాలలో 50% రిజర్వేషన్ - జీవో చేయుటకు ఈ సమావేశ డిమాండ్ గా మారాలని కోరారు. బీసీలను చులకనగా చూస్తే ముదిరాజుల పేర, గౌడది పేర చులకనగా మాట్లాడుతున్న తమ పార్టీ నాయకులపై చర్యలకై డిమాండ్ చేస్తూ, బీసీ అత్యాచార నిరోధక చట్టానికై డిమాండ్ చేయాలని కోరారు. గత 9 సంవత్సరాలుగా తమ ప్రభుత్వం బిసి కార్పొరేషన్, ఫెడరేషన్ నిధులను నిలిపివేసిన నేపథ్యంలో 50 వేల కోట్లు మూలధనంతో కార్పొరేషన్ పరిపుష్టి చేసి బీసీల అందరికీ రుణ సదుపాయం ఇచ్చే డిమాండ్ చేయాలని కోరారు. అన్ని బీసీ గురుకులాలకు, హాస్టళ్లకు పక్కాభవనాలు స్థలాలు మంజూరు చేయాలని చెప్పారు. రాజ్యాంగా నిర్దేశించిన రీతిలో వర్గంగా గుర్తించి కులాలు విచ్ఛిన్నం చేసే ఐక్యతను దెబ్బతీసిన గత ఆలోచన విధానం పై క్షమాపణ చెప్పి వారి ఐక్యతకు అనుకూల కార్యాచరణకు కట్టుబడే హామీకై డిమాండ్ చేయాలని కోరారు.బీసీలు తమ వర్గ శత్రువులనే భావజాలాన్ని అగ్రవర్గంలో నింపి తరవాత వచ్చిన రెడ్డి, రావు ఐక్యత ద్వారా ఇంతకాలం లాభాన్ని పొందిన ఈ ప్రభుత్వం రెడ్డి వర్గం దూరమయ్యాక మోసానికి తగు మోసం చూపి తమ అధికారానికి ఉపక్రమిస్తున్న తరుణంలో ఈ రావులకు బీసీలు గుర్తొచ్చారా అని ఆయన ప్రశ్నించారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం,వివిప్యాట్‌ల వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలి:జిల్లా కలెక్టర్

ఖమ్మం, జులై 20: (నేటినిజం ప్రతినిధి): ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వివిప్యాట్ ల వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడిఓసి లో ఏర్పాటు చేసిన ఈవిఎం, వివిప్యాట్ అవగాహన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తి చేసుకున్న ఈవీఎం యంత్రాల్లో 10 శాతం యంత్రాలను, వివి ప్యాట్లను సిబ్బంది శిక్షణ, ఓటర్లలో అవగాహన కార్యక్రమాల కొరకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవడం మన జన్మ హక్కు అని, ఈవీఎం యంత్రాలు, వివి ప్యాట్ ల ద్వారా ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలనే దాని పై ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కోసం అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు చొప్పున వాహనాలను సిద్ధం చేస్తున్నట్లు, పోలింగ్ కేంద్రం పరిధిలో ఈ వాహనాలు వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పిస్తాయని కలెక్టర్ అన్నారు. ఐడిఓసి, అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో రిటర్నింగ్ అధికారుల కార్యాలయం పరిధిలో సైతం అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, జిల్లాలో ముఖ్యమైన ప్రదేశాలలో విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు, ఈవీఎం, వివిప్యాట్ వినియోగించుకుని ఓటు ఎలా వేయాలని దానిపై విస్తృత ప్రచారం చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటు యంత్రాల అవగాహన మొబైల్ వాహనంను ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



ములుగు , జులై 20:(నేటినిజం ప్రతినిధి): వచ్చే ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగం పై ఓటర్లకు అవగాహన కార్యక్రమాలను ములుగు జిల్లా నియోజక వర్గనీ లో నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.

గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునే విధానం పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక వాహనం ద్వారా విస్తృత ప్రచార కార్యక్రమాలను జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ ఒక్క ఓటరుఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించడానికి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక వాహనం ద్వారా జిల్లాలోనీ నియోజక పరిధిలోని ఓటర్లకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించనున్నమని, అందులో భాగంగా ఈ రోజు నుండి ఎన్నికల షెడ్యూల్ వెలువడే వరకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వై వి గణేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ భాస్కర్, ములుగు తాహాసిల్దార్ ఏం సత్యనారాయణ స్వామి, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# బిఎల్ఓలు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి.. జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్, 20:(నేటినిజం ప్రతినిధి): బిఎల్ఓలు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. ఫోటో ఎలక్టోరల్ రోల్ స్పెషల్ సమ్మరి రివిజన్-2023పై శిక్షణ కి బి.ఎల్. ఓలు తప్పనిసరిగా హాజరు కావాలన్నాన్నారు. గురువారం మెదక్ పురపాలక శాఖ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులచే, ఏర్పాటు చేసిన బూత్ స్థాయి అధికారులు, ఫోటో ఎలక్టోరల్ రోల్ స్పెషల్ సమ్మరి రివిజన్-2023పై శిక్షణ, అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ? రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమర్ధవంతమైన, స్పష్టమైన ఎలక్టోరల్ రోల్ చక్కగా తయారు చేయాలన్నారు. పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల జాబితాను నిర్ధారించాలని, గరుడ (బిఎల్ఓ) యాప్ లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలని, అందరూ బూత్ స్థాయి అధికారులు గరుడ యాప్ ను ఉపయోగించే విధంగా చూడాలని ఆయన తెలిపారు.

సమ్మరి రివిజన్ లో లోటుపాట్లు సరిదిద్దుకొని ఏ దశలోను తప్పిదాలకు తావులేకుండా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఒక బూత్ లో 1500 కన్నా ఎక్కువ ఓటర్లు వున్నా, 2 కిలోమీటర్ల దూరం పోలింగ్ స్టేషనలు వున్నా కొత్త పోలింగ్ స్టేషన్ అనుమతి కోసం ఈసిఐ కి ప్రతిపాదనలు పంపి అనుమతి తీసుకుంటామని తెలిపారు. చనిపోయిన ఓటర్ల విషయంలో ఖచ్చితంగా మరణ ధృవీకరణ పత్రాన్ని పొంది, కుటుంబ సభ్యుల ద్వారా వాకబు చేసిన తరువాతే ఓటరు జాబితా నుండి వివరాలను కచ్చితంగా తొలగించాలన్నారు. బిఎల్ఓలు, సూపర్ వైజర్లు పరిశీలించి అసలైన ఓటర్ పేర్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

అనాధలు, ఒంటరి, కూలీ కోసం ఊరూరా తిరిగే వారి వివరాలను కూడా సేకరించి వారి స్థిర చిరునామా ఆధారంగా ఓటరుగా నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా ఉన్న ప్రతి ఒక్కరి ఫోటో, వివరాలు సరిగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులు, వృద్ధుల కోసం ర్యాంపులతో పాటు ఇతర మౌళిక సదుపాయాలను ఖచ్చితంగా కల్పించాలన్నారు. బిఎల్ఓ లు ఇంటింటి సర్వే చేసిన ఫామ్ 6, 7, 8 ధరఖాస్తులను ఆర్డీఓ కార్యాలయంలో పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్, మెదక్ తహశీల్దార్ శ్రీనివాస్, బిఎల్ఏ లు, సూపర్ వైజర్లు, బిఎల్ఓ లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ, అమిత్ షాను కలిసిన పొంగులేటి సుధాకర్



న్యూ ఢిల్లీ జూలై 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా లను బిజెపి తమిళనాడు సహ ఇన్చార్జి,తెలంగాణ బీజేపీ పార్టీ రాష్ట్ర కోర్ కమిటి సభ్యుడు,మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి గురువారం డిల్లీ లో మర్యాదపూర్వకంగా కలిసారు

. ఈ సందర్భంగా తమిళనాడు మరియు తెలంగాణ రాష్ట్రం లో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా కొనసాగుతున్న విధానాలను చర్చించడం జరిగిందని సుధాకర్ రెడ్డి తెలిపారు.

# రేషన్ షాపులను పరిశీలించిన కేంద్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు

మెదక్, 20:(నేటినిజం ప్రతినిధి):మెదక్ జిల్లాలోని తూప్రాన్, మెదక్ పట్టణాల్లో రేషన్ షాపులను గురువారం కేంద్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ ఉపేందర్, జీఎల్ శర్మ పరిశీలించారు. అనంతరం మెదక్ కలెక్టర్ ఆఫీస్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా



రేషన్ షాప్, అంగన్వాడి సెంటర్, హాస్టల్స్, స్కూళ్లలో బియ్యం నాణ్యతను ఇబ్బందులను కేంద్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ ఉపేందర్, జీ ఎల్ శర్మ అడిగి తెలుసుకున్నారు. రేషన్ షాపులు సమయ పాలన పాటించాలని, తప్పకుండా కీ రిజిస్టర్ అమలు చేయాలని లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలన్నారు.

ఫోర్ట్ ఫైడ్ ప్రాముఖ్యతను ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలన్నారు.. అనంతరం మెదక్ లో ఎంఎల్ఎస్ గోదాంను సందర్శించి బియ్యం నాణ్యతను పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ శ్రీనివాస్, డీఈవో, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ విజయలక్ష్మి, జిల్లా మెట్రోలజీ అధికారి, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.






# కొట్టు విశాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లలిత కుమారి

తాడేపల్లి గూడెం జూలై 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి మరియు దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తనయుడు కొట్టు విశాల్ పుట్టినరోజు పురస్కరించుకొని బీసీ బీసీ మహిళా సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లలిత కుమారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ మేరకు ఆమె ఆయన స్వగృహానికి వెళ్లి పులా గుచ్చం ఇచ్చి శుబాకాంక్షలు తెలిపారు.సందర్భంగా విశాల్ రాజకీయంగా సామాజికంగా ప్రజలకు రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలందించాలని, ఇలాగే మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

# జేపీ నడ్డాతో పవన్ కళ్యాణ్ భేటీ.. ముగిసిన ఢిల్లీ పర్యటన

న్యూఢిల్లీ, జులై 20:భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయాధ్యక్షులు జగత్ ప్రకాశ్ నడ్డాతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గురువారం ఉదయం భేటీ అయ్యారు. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) సమావేశానికి హాజరయ్యేందుకు ఢిల్లీ పర్యటన చేపట్టిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఆ పార్టీ సీనియర్ నేత నాదెండ్ల మనోహర్ గురువారం పర్యటన ముగించుకుని విజయవాడకు తిరిగి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో విమానాశ్రయానికి బయల్దేరి వెళ్తూ జేపీ నడ్డాతో సమావేశమయ్యారు. మంగళవారం జరిగిన ఎన్డీఏ సమావేశం కోసం సోమవారం సాయంత్రమే ఢిల్లీ చేరుకున్న నేతలిద్దరూ మూడు రోజులుగా బీజేపీ పెద్దలతో మంతనాలు సాగించారు. బుధవారం కేంద్ర మంత్రి, ఆంధ్రప్రదేశ్ బీజేపీ వ్యవహారాల ఇంచార్జి వి.మురళీధరన్‌ను, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన నేతలు గురువారం బీజేపీ అధ్యక్షుడితో సమావేశమయ్యారు.

ఈ భేటీలో ఏం చర్చించారన్న విషయాలపై ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. అయితే రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమే లక్ష్యంగా రోడ్ మ్యాప్ గురించి, ఆ క్రమంలో 2014 తరహా కూటమి గురించి చర్చించినట్టు తెలిసింది. తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకుంటేనే జగన్మోహన్ రెడ్డిని నిలువరించగలమని, క్షేత్రస్థాయిలో పరిస్థితులకు అనుగుణంగా ఈ పొత్తు అనివార్యమని అధిష్టానం పెద్దలకు పదే పదే చెప్పినట్టు సమాచారం.మరోవైపు బీజేపీ అధిష్టానం తెలుగుదేశం పార్టీతో పొత్తుపై వ్యూహాత్మక మౌనాన్ని పాటిస్తోంది. పార్టీలోని కొందరు నేతలిచ్చిన సమాచారం ప్రకారం తెలుగుదేశం, వైఎస్సార్సీపీ పార్టీలతో సమదూరం పాటించాలని నిర్ణయించినట్టు తెలిసింది. అలాగే బీజేపీ సొంతంగా ఎదగాలంటే తెలుగుదేశం పార్టీతో పొత్తు అడ్డుగా మారుతోందని, ఈసారికి జనసేనతో మాత్రమే కలిసి సాగాలని.. ఒకవేళ జనసేన తమను వదులుకుని తెలుగుదేశంతో వెళ్లిపోయినా సరే, ఒంటరిగానే పోటీ చేయాలన్న భావనలో ఉన్నారని సమాచారం.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

## -ఏమైనా సంఘటనలు జరిగితే రక్షణ చర్యలు చేపట్టేందుకు వీలుగా వెంటనే సమాచారం ఇవ్వండి.

## -మరో మూడు, నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు.

## -అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లొద్దు:: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



ములుగు , జులై 20:(నేటినిజం ప్రతినిధి): అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపినందున....భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

గురువారం వాజేడు మండలం లోని పేరూరు, చందుపట్ల కృష్ణాపురం , మొడికుంట వాగు,, పేరూరు పి హెచ్ సి సెంటర్, కన్నాయిగూడెం మండలంలలోనీ తుపాకుల గూడెం బ్యారేజ్ ను గోదావరికి ఎగువనున్న కాళేశ్వరం నుండి వరద ఉధృతి అధికంగా ఉన్న ప్రాంతాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు.

గత సంవత్సరం వరద అధికంగా వచ్చిన ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి రాబోయే మూడు, నాలుగు రోజుల్లో భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా తరలించాలని కలెక్టర్ సూచించారు.

వరదల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి, ప్రజలను తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ముందస్తులో భాగంగా రెండు ఎన్ డి ఆర్ ఎఫ్ టీములు ఏటూరు నాగారం లో సిద్ధం చేశాం అని అన్నారు. గర్భిణీ స్త్రీలను ముందస్తుగా హెచ్ సి లకు తరలించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో భారీ వర్షాలు ఉన్నందున గ్రామాలలో పాత ఇండ్లు, గుడిసే లలో, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని, అలాగే నది తీరా గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను నదులలోకి, వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని కలెక్టర్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

గోదావరికి ఎగువనున్న కాళేశ్వరం నుండి వచ్చే వరదకు వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తహశీల్దార్ లు, ఎంపిడివో లు తమ మండల పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డ్ లు పెట్టాలన్నారు.

అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతో రోడ్లు తెగిపోయిన, ఉదృతంగా ప్రవహించేనా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రెండు దిక్కులా బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, త్రెడ్ మరే

ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా చూడాలన్నారు.

వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉంటుదని కాబట్టి రోడ్డు రవాణా,విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ అధికారులు విద్యుత్, ఆర్ ఆ బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.

మరో నాలుగు రోజులు పరిస్థితి ఇలాగే ఉంటుందని, భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో ప్రజల అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.

జిల్లాలోని చెరువులు, కుంటలు, ప్రోజెక్ట్ లలోని నీటి మట్టాలను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అలాగే గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీ లు సైతం తమ పరిధిలోని చెరువుల నీటి మట్టాలను గమనిస్తూ... ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, వాజేడు స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్, తాహాసిల్దార్ సయ్యద్ సర్వర్, ఎంపీడీవో విజయ, కన్నాయి గూడెం స్పెషల్ ఆఫీసర్ వెంకయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పళ్ళ బుచ్చయ్య, తహసిల్దార్ సలీం, ఎంపీడీవో ఫనీ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# సింగిల్ పర్మిట్ విధానం, ఫిట్నెస్ ఫీజులు తగ్గించండి - కెటిఆర్‌కి లారీ యజమానుల వినతి

హైదరాబాద్, జులై 20: తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ విధానం అమలు చేయాలని, ఫిట్నెస్ ఫీజులు తగ్గించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర మంత్రి కేటీఆర్ ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. గురువారం అసోసియేషన్ అధ్యక్షుడు మంచిరెడ్డి రాజేందర్‌రెడ్డి ఉపాధ్యక్షుడు సయ్యద్ సాదిక్ రామచంద్ర రెడ్డి, జనరల్ సెక్రెటరీ చాంద్ పాషా, కోశాధికారి సుధాకర్ గౌడ్ తదితరులు కలిసి మంత్రి కేటీఆర్ కు తమ సమస్యలు విన్నవించుకున్నారు.

సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి కేటీఆర్ రవ అధ్యక్షుడు మరో మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు హామీ ఇచ్చినట్టు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సయ్యద్ సాదిక్ తెలిపారు. ఇదివరకే తెలంగాణ ప్రభుత్వం అనేక సమస్యలను పరిష్కరించి లారీ వ్యవస్థకు మంచి ఊపు ఇచ్చిందని కొనియాడారు. ఈ సందర్భంగా



మంత్రి కేటీఆర్ కు పుష్పగుచ్చాన్ని అందించారు. అనంతరం కేటీఆర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సయ్యద్ సాదిక్, రామచంద్ర రెడ్డి, జనరల్ సెక్రెటరీ చాంద్ పాషా, కోశాధికారి సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# గ్రంథాలయాల అభివృద్ధి , డిజిటలైజేషన్‌ను ప్రోత్సహించడానికి ప్రత్యేక "ఫెస్టివల్ ఆఫ్ లైబ్రరీస్ 2023"ను ప్రారంభించనున్న భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ, జులై 20:భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము 2023 ఆగస్టు 5 , 6 తేదీలలో న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్ హాల్ నెం.5 లో రెండు రోజులపాటు జరిగే 'ఫెస్టివల్ ఆఫ్ లైబ్రరీస్ 2023' ను ప్రారంభిస్తారు.

కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఈ ఫెస్టివల్ ను నిర్వహిస్తోంది. న్యాయ శాఖ (స్వతంత్ర హోదా) , సాంస్కృతిక, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ రోజు న్యూఢిల్లీలో "ఫెస్టివల్ ఆఫ్ లైబ్రరీస్" షెడ్యూల్ ను ఆవిష్కరించారు. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ గోవింద్ మోహన్, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి ముగ్ధా సిన్హా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ ఉత్సవం ముగింపు కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి శ్రీ జగ్దీప్ ధన్కర్ హాజరవుతారు. భారతదేశంలో గ్రంథాలయాల ఆధునీకరణ, డిజిటలైజేషన్ పై చర్చను ప్రారంభించడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకానిక్ లైబ్రరీలను కూడా ఈ ఫెస్టివల్ హైలైట్ చేస్తుంది.

అర్జున్ రామ్ మేఘ్వాల్ మీడియాతో మాట్లాడుతూ, లైబ్రరీ ఫెస్టివల్ 2023 విజ్ఞానం, కల్పనకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. గ్రంథాలయాలు వ్రాతప్రతులను భద్రపరచడంతో పాటు చరిత్ర కు, అపరిమిత భవిష్యత్తు కు మధ్య గల అంతరాన్ని పూడుస్తాయని ఆయనఅన్నారు. మన డిజిటల్ లైబ్రరీ చొరవ అడ్డంకులను విచ్ఛిన్నం చేస్తుందని, పౌరులందరికీ విజ్ఞాన ప్రాప్యతతో సాధికారత కల్పిస్తుందని, లైబ్రరీల పరివర్తన శక్తిని, వన్ నేషన్, వన్ డిజిటల్ లైబ్రరీ అందించే అపరిమితమైన అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఉత్సాహంగా సంబరాలుచేసుకుందామని కేంద్ర మంత్రి అన్నారు.

అభివృద్ధికి మానవ కేంద్రీకృత విధానంలో గ్రంథాలయాలు ఒక ముఖ్యమైన భాగం కాబట్టి లైబ్రరీల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తామని మంత్రి తెలిపారు.

భౌతిక పద్ధతిలో గ్రంథాలయాలు మన దేశంలో గర్వించదగిన స్థానాన్ని ఆక్రమించాయని, ప్రజల్లో పఠన సంస్కృతిని పునరుద్ధరించాలని భావిస్తున్నామని ఆయన వివరించారు.

భౌతిక, డిజిటల్ లైబ్రరీల సమతుల్యతను పాటించాలని, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు లైబ్రరీల్లో చదవడాన్ని ఆస్వాదించడానికి ప్రత్యేక కార్నర్ లను సృష్టించాలని శ్రీ అర్జున్ రామ్ మేఘ్వాల్ నొక్కి చెప్పారు.

ఈ సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ గోవింద్ మోహన్ మాట్లాడుతూ, గ్రంథాలయాలు , మ్యూజియంల మధ్య లోతైన సంబంధం ఉందని, భౌతిక , డిజిటల్ లైబ్రరీల తగిన సమ్మిళితం కూడా ఉండాల్సిన అవసరం ఉందని, ఈ రెండు అంశాలపై ఫెస్టివల్ లో సుదీర్ఘంగా చర్చిస్తామని చెప్పారు.

భావోద్వేగ, మానసిక వికాసానికి గ్రంథాలయాలు చాలా అవసరం, కాబట్టి, ప్రజలలో పఠన అలవాట్లను పునరుద్ధరించడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. ఢిల్లీ లో ఫెస్టివల్ ఆఫ్ లైబ్రరీస్ ఉత్తేజకరమైన ప్రారంభ కార్యక్రమాలు, ప్రదర్శనలు , ప్యానెల్ చర్చలతో ప్రారంభమవుతుంది. ఇది భారతదేశం అంతటా ఉన్న గ్రంథాలయాలకు ప్రత్యేక ర్యాంకింగ్ వ్యవస్థను కూడా ప్రవేశపెడుతుందని, గ్రంథాలయ పర్యావరణ వ్యవస్థలో ఆరోగ్యకరమైన పోటీ, పురోగతిని ప్రోత్సహిస్తుందని శ్రీ గోవింద్ మోహన్ తెలిపారు.

ఈ సందర్భంగా కేంద్ర సాంస్కృతిక శాఖ సంయుక్త కార్యదర్శి ముగ్ధా సిన్హా మాట్లాడుతూ, గ్రంథాలయాలు సమాజానికి డ్రాయింగ్ రూమ్స్ అని, భౌతిక గ్రంథాలయాలు విస్తరిస్తున్నప్పటికీ పుస్తకాల ప్రచురణ మాదిరిగానే గ్రంథాలయాలు, పాఠకుల సంఖ్య తగ్గుముఖం పడుతోందన్నారు. డిజిటల్, సోషల్ మీడియా, కొత్తతరం సాంకేతిక పరిజ్ఞానంతో ఇళ్ల నుంచి, పరికరాల సౌలభ్యంతో చదవడం సులభతరం కాగా, తమ అరుదైన పుస్తకాలు, రాతప్రతులు, ఆర్కైవ్స్ తో లైబ్రరీలు తమను తాము పునర్నిర్మించుకోవాలని, అందరికీ సులభంగా అందుబాటులో ఉండే విధంగా మెరుగైన మౌలిక సదుపాయాలు, ఇతర డిజిటల్ డివైజ్ సౌకర్యాలతో తమను తాము ఆధునీకరించుకోవడం ఎంతైనా అవసరం అని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని లైబ్రరీల మొత్తం పర్యావరణ వ్యవస్థను అన్వేషించడం , వారు ఖాళీ రీడింగ్ రూమ్ ల నుండి సాంస్కృతిక హాట్ స్పాట్ లకు ఎలా పట్టభద్రులు కావచ్చో అన్వేషించడం ఫెస్టివల్ ఆఫ్ లైబ్రరీస్ లక్ష్యం.

ఈ ఉత్సవం 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' రెండవ దశలో భాగంగా ఉంది.గ్రంథాలయాల అభివృద్ధి, డిజిటలైజేషన్ ను ప్రోత్సహించడానికి, భారతదేశంలో పఠన సంస్కృతిని పెంపొందించడానికి ప్రధాన మంత్రి దార్శనికతకు అనుగుణంగా ఉంది. లైబ్రరీల ఆధునీకరణ, డిజిటలైజేషన్ పై చర్చకు శ్రీకారం చుట్టి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకానిక్ లైబ్రరీలను ప్రదర్శించడానికి ఫెస్టివల్ ఆఫ్ లైబ్రరీస్ ఒక వేదికగా ఉపయోగపడుతుంది. భారతదేశంలో ఆదర్శ గ్రంథాలయాల అభివృద్ధికి గ్రామ, కమ్యూనిటీ స్థాయిల వరకు కార్యాచరణ ఆధారిత విధానాలను రూపొందించడం దీని లక్ష్యం.

భారతదేశం అంతటా ఉన్న గ్రంథాలయాలకు ప్రత్యేక ర్యాంకింగ్ వ్యవస్థను ప్రారంభించడానికి ఈ ఉత్సవం గుర్తుగా ఉంటుంది, ఇది గ్రంథాలయ రంగంలో శ్రేష్టత , ఆవిష్కరణలను మరింత ప్రోత్సహిస్తుంది. భారత ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ ధన్కర్ అధ్యక్షతన జరిగే ముగింపు కార్యక్రమంతో ఉత్సవం ముగుస్తుంది.

క్రౌడ్ సోర్స్డ్ డైరెక్టరీ ఆఫ్ లైబ్రరీస్ ను ప్రారంభించడం, దీర్ఘకాలిక సహకార కార్యక్రమాల కోసం మూడు ప్రముఖ గ్రంథాలయాలు- ఖుదా బక్ష్ ఓరియంటల్ పబ్లిక్ లైబ్రరీ, పాట్నా; రాంపూర్ రజా గ్రంథాలయం, రాంపూర్; మౌలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్, టోంక్ మధ్య త్రైపాక్షిక అవగాహన ఒప్పందంపై సంతకం చేయడం, రాంపూర్ రజా లైబ్రరీ 250 సంవత్సరాల వేడుకలను ప్రారంభించడం, రాంపూర్ రజా లైబ్రరీ ఆధారిత కథాంశంతో సాస్బీ లైబ్రరీ సిరీస్ ను ప్రారంభించడం , 22 ప్రాంతీయ భాషలలో కర్సివ్ రైటింగ్ పుస్తకాల సమూహాన్ని విడుదల చేయడం మొదలైనవి ఈ ఉత్సవంలో ప్రధానాంశాలు.

ఫెస్టివల్ ఆఫ్ లైబ్రరీస్ అనేది లైబ్రరీల మొత్తం పర్యావరణ వ్యవస్థ నుండి పాల్గొనేవారిని నిమగ్నం చేయడానికి ప్రేరేపించడానికి ఉద్దేశించిన ఒక ప్రత్యేకమైన కార్యక్రమం. ఈ ఫెస్టివల్ లో కొత్త కార్యక్రమాలు, ప్రచురణలు కూడా ప్రారంభం కానున్నాయి.

ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ చర్చలు, ప్యానెల్స్ ఉంటాయి, ఇందులో పాల్గొనేవారు భారతీయ రాష్ట్రాలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న లైబ్రరీల నుండి ఉత్తమ నిర్వహణ పద్ధతులను అన్వేషించవచ్చు. సాహిత్యోత్సవాల నిర్వాహకులు, యువ రచయితలు, ప్రచురణ సంస్థలు తదితరులతో ముఖాముఖి నిర్వహిస్తారు. నేషనల్ మిషన్స్ ఆన్ లైబ్రరీస్ మాన్యుస్క్రిప్ట్స్ అండ్ ఆర్కైవ్స్ తో సహా లైబ్రరీల కోసం పథకాలు , వాటి సేకరణలపై ప్రత్యేక సెషన్లు దృష్టి పెడతాయి.

సందర్శకులు కార్టోగ్రఫీ, కాలిగ్రఫీ, కర్సివ్ రైటింగ్ , గిరిజన ఫాంట్లు , స్క్రిప్టను ప్రదర్శించే 10 ఆకర్షణీయమైన ప్రదర్శనలను ఆస్వాదించే అవకాశం ఉంటుంది. ఆర్కైవ్స్ డిజిటలైజేషన్, ముఖ్యంగా ప్రైవేట్ సేకరణలపై చర్చిస్తారు.

# బీజేపీవన్నీ డ్రామాలే- మంత్రి తలసాని

హైదరాబాద్, జులై 20:డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో బీజేపీవన్నీ డ్రామాలేనని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. గురువారం ఆదర్శ నగర్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో గల తన కార్యాలయంలో మీడియా తో మాట్లాడారు. దేశంలో పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఉచితంగా ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అని వివరించారు. స్వయం పాలన లో పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్ని మౌలిక సౌకర్యాలు, వసతులతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.65 లక్షల ఇండ్లను, జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో పేదలకు నిర్మించిన ఇండ్ల కార్యక్రమంలో లబ్దిదారుడి వాటా, బ్యాంక్ రుణం, కొంత ప్రభుత్వ సహాయం ఉండేదని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం లబ్దిదారుడిపై ఒక్క పైసా భారం లేకుండా ఉచితంగా నిర్మించి ఇస్తుందని వివరించారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ఐడీహెచ్ కాలనీలోనే మొట్టమొదటగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించడం జరిగిందని చెప్పారు. ఇప్పటికే నగరంలోని సనత్ నగర్, కార్వాన్, ముషీరాబాద్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ తదితర నియోజకవర్గాలలో ఇండ్లను నిర్మించి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కొల్లూరు లో 6,700 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీని ఇటీవలనే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించినట్లు తెలిపారు. ఆ ఇండ్లను కూడా అర్హులైన లబ్దిదారులకు అందజేయనున్నట్లు మున్సిపల్ శాఖ మంత్రి ప్రకటించారని చెప్పారు. కేంద్ర మంత్రిగా, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న కిషన్ రెడ్డికి అధికారికంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి పరిశీలించే అవకాశం ఉన్నప్పటికీ అలా కాదని రోడ్డుపై బైఠాయించాల్సిన అవసరం ఏముందని, ఏం ఆశించి ఎందుకోసం ఈ రాద్ధాంతం చేస్తున్నారో చెప్పాలని మంత్రి శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.

ఇండ్లను లబ్దిదారులకు పంపిణీ చేస్తామని ప్రకటించిన తర్వాత కూడా ఈ ఆందోళన ఎందుకు చేస్తున్నారో చెప్పాలన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం మీరు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. నిజంగా పేదలకు మేలు చేయాలనే ఆలోచన మీకు ఉంటే కేంద్ర ప్రభుత్వం నుండి ఎందుకు నిధులు తేలేకపోతున్నారని ప్రశ్నించారు. పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేకపోతున్న పేదలకు అర్హులైన ఒకొక్కరికి రూ. 3 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే విధంగా గృహలక్ష్మి అనే నూతన కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించున్నట్లు వివరించారు. ఒక్కో నియోజకవర్గ పరిధిలో 3 వేల మంది అర్హులకు ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని చెప్పారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నంలో భాగంగానే రోడ్డుపై అర్థం లేని ఆందోళన చేపట్టారని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొని ప్రశంసించిన విషయం వాస్తవం కాదా ? అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఇక నైనా తమ వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు.

## వర్షాలకు దెబ్బతింటున్న శిలాశాసనం



రాజన్న సిరిసిల్ల, జులై 20:(నేటి నిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని భీమేశ్వరాలయం ఎదుట ఉన్న చరిత్ర కలిగిన పురాతనమైన శిలాశాసనం దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రచయితల వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతనమైన శిలాశాసనంపై ఉన్న అక్షరాలుభారీ వర్షాలకు కనుమరుగైతున్నాయని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు దృష్టి సారించి, తగు చర్యలు తీసుకొని, అపూర్వ సంపదను కాపాడాలని ఆయన కోరారు.

# గ్రామాల అభివృద్ధి, యువత ఉపాధే లక్ష్యం-డాక్టర్ చెన్నమనేని వికాస్




రాజన్న సిరిసిల్ల, జులై 20:(నేటి నిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం గుర్రంవానిపల్లిలో గురువారం గ్రామస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా డాక్టర్ చెన్నమనేని వికాస్- డాక్టర్ దీప దంపతులు హాజరై, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో కాలానుగుణంగా వచ్చే వ్యాధులు, వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, యువతకి నైపుణ్యంతో కూడిన విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ చెన్నమనేని వికాస్ మాట్లాడుతూ యువతకి నైపుణ్య అభివృద్ధి కేంద్రాల ద్వారా నైపుణ్యాలు అందించి ఉద్యోగాలు కలిపించడం జరుగుతుందన్నారు. నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను 15 ఏళ్ల క్రితమే మాజీ మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కోనరావుపేట మండలం నాగారం, జగిత్యాల జిల్లా రాయికల్, మెట్ పల్లి మండలం వెంకట్రావుపేటలో ఏర్పాటు చేసి, నైపుణ్యాలు అందింది అవకాశాలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. యువత అవకాశాలను వినియోగించుకోవాలని అన్నారు .ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ ముఖ్యమని, జబ్బులు రాకుండా జాగ్రత్తలు ముందుగానే తీసుకోవాలి అన్నారు. ముంపు గ్రామాలలో మహిళలు, యువత ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని, జీవనోపాధికి చిన్నపాటి పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవటానికి ప్రతిమ ఫౌండేషన్ ద్వారా సహాయం అందిస్తాం అనితెలిపారు. ఎల్లవేళలా ప్రజా సేవకు అందుబాటులో ఉంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో లో గ్రామ అభివృద్ధి కమిటీ గుర్రం లక్ష్మారెడ్డి, కంది రాజిరెడ్డి,హరిరెడ్డి,సతీష్ రెడ్డి, ఎడ్ల నరసింహారెడ్డి మహిళలు, యువత గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యార్థులకు చెస్ పోటీలలో పతకాలు




కరీంనగర్, జులై 20: (నేటినిజం ప్రతినిధి): క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు రోజు వారి చేసేటువంటి పనుల నుండి కలిగే ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చు. తద్వారా సుఖవంతమైన జీవితాన్ని గడుపవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి తెలిపారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్ లో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వివిధ క్రీడల గురించి తెల్సుకోవాలని మరియు అందులోని అంశాలను విశ్లేషించి పాల్గొనేలా ఆసక్తిని పెంచుకోవడమే కాకుండా అందులో విజయాన్ని పొందేటట్టుగా ముందు వరుసలో ఉండాలని తెలిపారు.

ప్రత్యేకంగా క్రీడల ద్వారా ఎన్నో లాభాలు చేకూరుతాయని అందుకు ఉదాహరణ నేటి కాలంలో చాలా మంది వివధ రోగాల భారిన పడుతున్నారని అందులో చాలా మంది బి.పి., షుగర్ పేషెంట్లు ఉన్నారని వారికి వ్యాయామమే మరియు క్రీడల్లో పాల్గొనడమే పెద్ద ఔషధమని పలు నివేధికల ద్వారా స్పష్టమవుతున్నదని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వైశ్యా భవన్లో నిర్వహింపబడిన తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ విద్యార్థుల చెస్ టోర్నమెంట్ లో పాఠశాలకు చెందినటువంటి బి. శ్రీ గౌరీప్రసన్న, పదవ తరగతి, ప్రథమ స్థానం, పదిహేను వేల రూపాయల నగదు బహుమతి ప్రశంసా పత్రం, మామిడి శరణ్య, పదవ తరగతి, ద్వితీయ స్థానం, పది వేల రూపాయల నగదు బహుమతి ప్రశంసా పత్రం, తాటిపల్లి విశాల్, తొమ్మిదవ తరగతి, పదివేల రూపాయల నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రం తదితరులు ఉత్తమ స్థానాలను కైవసం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. అఖండ విజయాలను నమోదు చేసిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న గోదావరి ఉధృతి.. మొదటి హెచ్చరిక జారీ

అమరావతి, జులై 20: భద్రాచలం వద్ద గోదావరి క్రమక్రమంగా పెరుగుతున్నది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు, ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం ఉధృతంగా సాగుతున్నది. గురువారం ఉదయం 8.00 గంటలకు 39.5 అడుగులున్న గోదావరి.. క్రమ క్రమంగా పెరుగుతూ సాయంత్రం 6.00 గంటలకు 43.30 చేరుకుంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు నిమగ్నం మయ్యారు.

ఎటపాక మండలం లోని నెల్లిపాక రోడ్డు పైకి వరద నీరు వీరయిగూడెం నెల్లిపాక కు కన్నయిగూడెం రోడ్డు పై వరద నీరు చేరడంతో గట్టుగూడెం, కన్నయిగూడెం మధ్య రాకపోకలు నిలిచాయి. అధికారులు లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రంతాలకు తరలిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. భద్రాచలం వద్ద గోదావరి పెరుగుతుండటంతో లోతట్టు కాలనీ వాసులు, ముంపు వాసులు ఆందోళన చెందుతున్నారు.

# ఓటు వేసే విధానంపై అవగాహన తప్పనిసరి

**– జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్**

**– ఐ డి ఓ సి లో ఈవీఎం, వీవీప్యాట్ల ప్రదర్శన కేంద్రం ప్రారంభం**

రాజన్న సిరిసిల్ల, జులై 20:(నేటినిజం ప్రతినిధి): ఈవీఎం, వీవీప్యాట్ల ద్వారా ఓటు వేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో ఈవీఎం, వీవీప్యాట్ల ప్రదర్శన కేంద్రాన్ని



గురువారం అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్కు , ఐ డి ఓసి లోని ప్రభుత్వ శాఖల కు వచ్చే ప్రజలకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఇప్పటికే సిరిసిల్ల ,వేములవాడనియోజకవర్గాలకు ఒకటి చొప్పున రెండు ప్రచార రథాలను ఏర్పాటు చేసి ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్లకు ఓటు వేయడం ఎలా అనే అంశంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ కార్యాలయాలలో కూడా ఈవీఎం, వీవీప్యాట్ల ప్రదర్శన కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.రెండు నెలల కు పైగా ఈ ప్రదర్శన కేంద్రాలు ఓటర్లకు అవగాహన నిమిత్తం అందుబాటులోఉంటాయన్నారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ,ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ పాషా, రహమాన్, సీనియర్ సహాయకుడు రహీం, తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUBAL-CUM-XXVII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT: AT SECUNDERABAD O.P. NO.463 OF 2022**

Between:
**Smt. Talari Swaroopa and Others**
.....Petitioners
**And**
**Sri. Chaitanya S. and Others**
..Respondents

To
1.Mr. Chaithanya, S/o. Sundar Raju, Aged: 39 years, Occ:Driver of Crime Vehicle, R/o. # E-308, West Metro Apartments, BHEL Friends Colony, Chandanagar, Hyderabad- 500 050.
..Respondent No.1
2. M/s. Lessee United Spirits Limited, rep.by. S.Chaitanya, Owner of Maruti Ignis Zeta Car bearing No.KA-35-N-7518, Office situated at #E-308, West Metro Apartments, BHEL Friends Colony, Chandanagar, Hyderabad- 500 050.
..Respondent No.2

Please take Notice that the above Petitioners have filed above case for compensation of Rs.18,00,000/- (Rupees Eighteen Lakhs Only) against the Respondents. The Hon'ble Court has ordered a Publication against you for service of summons by way of Paper Publication. Therefore, you are hereby directed to appear before the said court on **31-07-2023 at 10.30 A.M.** personally or through an Advocate, failing which the matter will be heard in your absence.

(BY ORDER OF THE COURT)

**G. UDAY KUMAR**
**SREE LATHA CHATLA,**
**Advocates**
# 10-1-703, Plot No.514, 1st Floor, Road No.10, Lane No.9, Kasturba Gandhi College Road, West Marredpally, Secunderabad- 500 026.

# బీసీ బంధు తరహాలో త్వరలో 'మైనారిటీ బంధు' : హరీష్‌రావు



హైదరాబాద్, జులై 20:బీసీబంధు తరహాలోనే రాష్ట్రంలో పేద మైనారిటీలకూ రూ.లక్ష ఆర్థిక సాయం అందజేస్తామని, త్వరలోనే ప్రభుత్వం ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేస్తుందని మంత్రి హరీశ్‌రావు ప్రకటించారు. కుల, మతాలకు అతీతంగా ఏ వర్గంలో పేదరికం ఉన్నా.. దాన్ని పారద్రోలేందుకు కేసీఆర్ సర్కారు నిబద్ధతతో, చిత్తశుద్ధితో పని చేస్తోందని స్పష్టం చేశారు. మైనారిటీ బంధు పథకాన్ని ప్రారంభించి స్వయం ఉపాధి మార్గాలను పెంపొందించేందుకు ముఖ్యమంత్రి సానుకూల దృక్పదంతో ఉన్నారని తెలిపారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ఈ ఆర్థిక సాయం అందజేస్తామని పేర్కొన్నారు. మైనార్టీలకు ఆర్థిక సాయంపై ఇప్పటికే సీఎం కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని, అధికారుల స్థాయిలో అమలుకు సంబంధించిన విధివిధానాలు సిద్ధమవుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంపై రెండు, మూడు రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని మంత్రి వెల్లడించారు.

పలు మైనార్టీ కార్పొరేషన్లకు చైర్మన్లుగా నియమితులైన వారిని మంత్రులు హరీష్‌రావు, మహమూద్ అలీ సన్మానించారు. జలవిహార్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యేలు షకీల్, దానం నాగేందర్, ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్, పలు మైనార్టీ కార్పొరేషన్ల చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ, మైనార్టీలను సీఎం కేసీఆర్ ఎంతో గౌరవిస్తారనీ, రెండు పర్యాయాలు మహమూద్ అలీని మంత్రిగా చేయడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. హిందూవులకు కల్యాణలక్ష్మి అమలు చేసినట్లు, మైనార్టీల కోసం షాదీ ముబారక్ అమలు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ క్రమంలో మైనార్టీల కోసం రూ.లక్ష ఆర్థిక సాయం పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామని, ఇందుకు సంబంధించిన జీవో ఒకటి, రెండు రోజుల్లోనే వస్తుందని పేర్కొన్నారు.

దేశంలో ఇప్పటికీ ముస్లింలు పేదవారిగానే ఉన్నారనీ, ఇదంతా కాంగ్రెస్ పార్టీ పాలన వల్లే జరిగిందని మంత్రి హరీష్‌రావు దుయ్యబట్టారు. ఈ ఏడాది బడ్జెట్‌లో మైనారిటీల సంక్షేమానికి రూ.2,200 కోట్ల నిధులతో ప్రాధాన్యత పెంచామన్నారు. కేసీఆర్ సర్కారు ఒకే ఒక్క సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాలలో కూడా పెట్టలేదని గుర్తు చేశారు. మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంతో పాటు– ఉర్దూ మీడియం కూడా అందుబాటు–లో ఉందని మంత్రి తెలిపారు. మైనార్టీ విద్యార్థులు డాక్టర్లు, ఇంజినీర్లుగా ఎదుగుతున్నారని పేర్కొన్నారు. ఉర్దూ మీడియంలో కూడా నీట్ నిర్వహించాలని అడిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరే అని తెలిపారు. ముస్లింల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ మాత్రమే అని హరీష్‌రావు స్పష్టం చేశారు.

# నీటి ముంపులో చింతూరు మన్యం.. పరుగులు పెడుతున్న శబరి

అమరావతి, జులై 20:అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చింతూరు మన్యంలోని శబరి నది క్రమేపి పెరుగుతోంది. శబరి నదికి అనుసంధానమైన వాగులు, వంకలు సోకిలేరు, కుయుగూరు, అత్తకోడళ్లు, చంద్రవంక వాగులు సైతం పొంగి ప్రవహిస్తున్నాయి. చుటూరు – ముకునూరు గ్రామాల మధ్య ఉన్న సోకిలేరు వాగు పొంగి చింతూరు – వీఆర్ పురం మండలాలతో పాటు పలు గిరిజన గ్రామాలకు, కుమ్మూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చంద్రవంక వాగు పొంగి ప్రవహిస్తోంది.

దీంతో వరద నీరు రోడ్లపైకి చేరడంతో కుమ్మూరు పంచాయతీలోని పలు గ్రామాలకు, చదలవాడ పంచాయతీ పరిధిలోని గిరిజనుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అంతేకాకుండా అంతర్రాష్ట్ర రాకపోకలకు సైతం అంతరాయం ఏర్పడింది. ఆంధ్రా – ఒడిశా రాష్ట్రాల మధ్య గల కుయుగూరు వాగు పొంగి జాతీయ రహదారిని ముంచెత్తింది. ఈ క్రమంలో ఒడిశా – ఆంధ్రా రాష్ట్రాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## టాస్క్- కలామ్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ ఎక్సలెన్స్ ఏర్పాటు కోసం..

# మహీంద్రా వర్శిటీ, టాస్క్ అవగాహన ఒప్పందం




హైదరాబాద్, జులై 20: అత్యంత వేగంగా విస్తరిస్తున్న ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) పరిశ్రమలో రాణించడానికి కావాల్సిన నైపుణ్యం యువతలో పెంపొందించడమే లక్ష్యంగా తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)తో మహీంద్రా యూనివర్సిటీ (ఎంయూ) అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. ఈ ఎంవోయూపై టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, మహీంద్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదురి సంతకాలు చేశారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఇటివల టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ యూత్ స్కిల్స్ డే కార్యక్రమంలో ఈ ఎంవోయూ జరిగింది. ఈ కార్యక్రమానికి కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మల్లా రెడ్డి హాజరయ్యారు. 'టాస్క్ – కలాం సెంటర్ ఫర్ ఆటోమోటివ్ ఎక్సలెన్స్'ను స్థాపించడం ఈ సహకార భాగస్వామ్యం లక్ష్యం. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదురి మాట్లాడుతూ కలామ్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ ఎక్సలెన్సని స్థాపించడంలో టాస్క్‌తో చేతులు కలపడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఈవీ పరిశ్రమలో నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి కృషి చేస్తామన్నారు. ప్రతిభావంతులైన యువతను తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈవీ పరిశ్రమలో నైపుణ్యం కలిగిన నిపుణులను అందించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. టాస్క్– కలాం సెంటర్ ఫర్ ఆటోమోటివ్ ఎక్సలెన్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో అధునాతన నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, ఆవిష్కరణల కోసం అత్యుత్తమ కేంద్రంగా పనిచేస్తుందని చెప్పారు. టాస్క్– కలాం సెంటర్ ఫర్ ఆటోమోటివ్ ఎక్సలెన్స్ యువతలో ఉపాధిని పెంపొందించడానికి పని చేస్తుందన్నారు. దీని స్థాపనతో తెలంగాణలో ఈవీ స్కిల్ డెవలప్‌మెంట్, రీసెర్చ్ కోసం స్ట్రాంగ్ ఎన్విరాన్మెంటల్ వ్యవస్థను నిర్మించడంలో ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో దీపక్ ఆనంద్, ప్రావిన్షియల్ పార్లమెంట్ సభ్యుడు, అంటారియా, శేఖర్ రెడ్డి (సీఐఐ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ చైర్మన్), మెకానికల్ అండ్ ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ భాస్కర్ తమ్మా, మహీంద్రా యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజినీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీధర్ మాడిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## వరి, కూరగాయల రైతులు కోసం..

# సింజెంటా ఇండియా కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణ

**-గేమ్ చేంజర్‌గా నిలవనున్న ఇన్సిపియో, సిమోడిస్**

హైదరాబాద్, జులై 20:వరి, పత్తి, కూరగాయల రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రముఖ అగ్–టెక్ కంపెనీ సింజెంటా ఇండియా ఇన్సిపియో, సిమోడిస్ ను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా సింజెంటా ఇండియా కంట్రీ హెడ్, మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ ఈ అధునాతన ఉత్పత్తులు, వినూత్నమైన ఫ్లినజోలిన్ సాంకేతికత ఆధారంగా వివిధ తెగుళ్ల నుంచి పంటకు రక్షణను అందిస్తాయన్నారు. వాతావరణ మార్పులు, తెగుళ్ళ నిరోధకత నుంచి ఉత్పన్నమయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవటానికి ఇవి అభివృద్ధి చేశామన్నారు. ఇన్సిపియో ఒక హై – ఎండ్ క్రిమిసంహారక కొత్త జాతుల కాండం తొలుచు పురుగులు, ఆకు ఫోల్డర్‌లు, వరి పంటపై దాడిని సమర్థవంతంగా ఎదుర్కొంటాయన్నారు. సిమోడిస్ వరి, పత్తి, కూరగాయలకు సీతాకోకచిలుకలు, చిమ్మట వంటి లెపిడోప్టెరా కీటకాల నుంచి రక్షణ అందిస్తుందన్నారు. మిరియాలు, వంకాయ, పత్తి, నేల గింజ, సోయాబీన్, ఎర్ర పప్పు తెగుళ్లను సరైన సమయంలో సమర్థవంతంగా నియంత్రించకపోతే 30 నుంచి 40 శాతం వరకు దిగుబడి నష్టపోయే అవకాశం ఉందన్నారు. వాతావరణ మార్పులపై ఇంటర్ గవర్నమెంటల్ ప్యానెల్ నివేదిక ప్రకారం.. గ్లోబల్ వార్మింగ్ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రపంచవ్యాప్తంగా కీటకాల పెరుగుదలకు కారణమవుతుందన్నారు. ఫలితంగా ధాన్యం దిగుబడి 10–25 శాతం తగ్గుతుందన్నారు. ఐఆర్ఆర్ఐ ప్రకారం.. రైతులు ప్రతి సంవత్సరం తెగుళు, వ్యాధుల కారణంగా నగటున 37 శాతం నష్టపోతున్నారన్నారు. "ఇన్సిపియో' , 'సిమోడిస్' అనేక చీడపీడల నుంచి రక్షణ కల్పిస్తాయన్నారు.

ఈ సందర్భంగా సింజెంటా ఇండియా చీఫ్ సస్టైనబిలిటీ ఆఫీసర్ డాక్టర్ కేసీ రవి మాట్లాడుతూ దేశంలో వరి, కూరగాయల సాగుదారులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి ఇన్సిపియో, సిమోడిస్‌లను ప్రవేశపెట్టిందన్నారు. అనేక తెగుళ్లకు వ్యతిరేకంగా సమర్థవంతమైన దీర్ఘకాలిక నియంత్రణను అందిస్తాయన్నారు. దిగుబడిని పెంచడానికి, పంట నాణ్యతను మెరుగుపరచడానికి, కూలీల ఖర్చుపై ఆదా, వారి జీవనోపాధికి భద్రత కల్పించడంపై దృష్టి పెట్టామన్నారు. వంకాయ ఉత్పత్తిలో




భారతదేశం రెండో అతి పెద్ద ఉత్పత్తిదారుగా ఉందన్నారు. వంకాయలో ఎక్కువ భాగం సింగపూర్, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, మాల్దీవులకు ఎగుమతి చేయబడుతుందన్నారు. వంకాయలో పురుగులు 50–70 శాతం దిగుబడి నష్టంతో పాటు పురుగులు, జాసిడ్‌లు, త్రిప్‌లను నియంత్రించడానికి రెమ్మ తొలుచు పురుగు, పండ్ల తొలుచు పురుగులు కఠినంగా ఉంటాయన్నారు. కీలక పంటలను ప్రభావితం చేసే అనేక రకాల హానికరమైన తెగుళ్లపై అత్యుత్తమ పనితీరుతో మొక్కల ఆరోగ్యాన్ని రక్షించే కొత్త ఇన్సిపియో, సిమోడిస్ మంచి ట్యాంక్ మిక్స్ ప్రొఫైల్‌ను కలిగి ఉంటాయన్నారు. అవసరమైతే ఇతర శిలీంద్రనాశకాలతో కలపవచ్చన్నారు. అనేక తెగుళ్లపై అద్భుతమైన నియంత్రణను అందిస్తుందన్నారు. తక్కువ సంఖ్యలో స్ప్రేలతో దీర్ఘకాలిక ప్రభావంతో, సాగుదారులకు గేమ్ ఛేంజర్గా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా సింజెంటా ఇండియా మార్కెటింగ్ హెడ్ బిక్రమ్‌జిత్ సింగ్ మాట్లాడుతూ వరి పొలాలపై వినాశనం కలిగించే రెండు సాధారణ తెగుళ్లైన కాండం తొలిచే పురుగులు, ఆకు ఫోల్డర్‌లను ఎదుర్కోవడంలో ఇన్సిపియో ముందుంటుందన్నారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం -సాయి చౌదరి

వికారాబాద్ జూలై 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : బాధితులకు అండగా ఉండి, విపత్తుల సమయంలో సేవలందించడంలోను, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటంలోనూ రెడ్ క్రాస్ సంస్థ ముందుంటుందని వికారాబాద్ జిల్లా సొసైటీ గౌరవ కార్యదర్శి సాయి చౌదరి అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రానికి రెడ్ అలర్ట్ ప్రకటించటంతో పలు గ్రామాలలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ పర్యటిస్తుందని తెలిపారు. హారిదాస్పల్లిలో వర్షానికి కూలిపోయినటువంటి కిష్టమ్మ ఇల్లును పరిశీలించారు. అనంతరం ఆ కుటుంబానికి వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ తాటి పత్రి ,హైజెనిక్ కిట్టు, వంట సామాగ్రి మొత్తము 5వేల రూపాయలు ఖరీదైన సామానులను వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ కార్యదర్శి సాయి చౌదరి వాళ్ళకి అందజేసినారు.

Printed, Published and own ed by VEENADA Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com